www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 50 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Wednesday, June, 10, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



# పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా శక్తి సభ

## మహిళా సంఘాలకు బస్సుల పంపిణీ

- వర్షంలో తడుస్తూనే వేదికపైకి సీఎం రేవంత్, మంత్రులు
- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సుల పంపిణీ
- స్వయం సహాయక సంఘాలకు చెక్కులు అందజేత...
- హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం - జోరు వానను లెక్కచేయని రేవంత్ రెడ్డి..

**హైదరాబాద్,జూన్,9:**
హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కార్యక్రమాలను కొనసాగించారు. మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'మహిళా శక్తి' మహాసభలో ఆయన పాల్గొన్నారు. కుండపోత వర్షంలోనూ తన సహచర మంత్రులతో కలిసి వేదికపైకి చేరుకున్న ముఖ్యమంత్రి, మహిళా స్వయం సహాయక సంఘాల కోసం కేటాయించిన 553 కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. సభ జరుగుతున్న సమయంలో నగరంలో భారీ వర్షం కురిసింది.
అయినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆయన జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన హైర్ ఛార్జీల చెక్కులను పంపిణీ చేశారు. 'ఇందిరా మహిళా శక్తి' వంటి వినూత్న పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకంలో భాగంగా మహిళా సంఘాలు కొనుగోలు చేసిన బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు (టీఎస్ఆర్టీసీ) లీజు ప్రాతిపదికన అందజేస్తారు.

## రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి...

### ధాన్యం కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని వ్యాఖ్య**
**కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపాటు**




**హైదరాబాద్,జూన్,9:**
తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలోవిమర్శలు గుప్పించారు. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేం ద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ అంది స్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్ప టికీ.. కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.

## హైదరాబాద్ లో భారీ వర్షం...

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్..

- తెలంగాణకు రెండ్రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ
- ఈదురుగాలులకు కూలిన చెట్లు, నిలిచిన విద్యుత్ సరఫరా
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన..



**హైదరాబాద్,జూన్,9:**
నైరుతి రుతుపవనాల ఆగమనానికి ముందే తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా,రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ 'ఎల్లోఅలర్ట్' జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం కూడా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగనుంది. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

**హైదరాబాద్‌లో భారీ వర్షం**
గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న భాగ్యనగరవాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు,మెరుపులు,బలమైనఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి.
కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్,లక్డీకాపూల్,ట్యాంక్ బండ్,నారాయణగూడ, హిమాయత్‌నగర్,బాగ్ లింగంపల్లి,రాంనగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షంకురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి,ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈదురుగాలుల ధాటికి రాం నగర్ వీఎస్టీ రోడ్డు,హైదర్‌గూడ తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.



రెండు రోజుల

## నష్టాలకు బ్రేక్..

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**సెన్సెక్స్ 394, నిఫ్టీ 119 పాయింట్ల మేర లాభం**

**ముంబయి,జూన్,9:**
గత రెండు సెషన్లుగా కొనసాగుతున్న వరుస నష్టాలకు మంగళవారం బ్రేక్ పడింది. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ట్రేడింగ్ చివరి గంటలో కొనుగోళ్ల మద్దతు వెల్లువెత్తడంతో సూచీలు గణనీయంగా పుంజుకున్నాయి. మార్కెట్ ముగిసే సమయానికిబీఎస్ఈ సెన్సెక్స్ 394.50 పాయింట్ల లాభంతో 73,918.76 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 119.10 పాయింట్ల వృద్ధితో 23,242.10 వద్ద స్థిరపడ్డాయి. నేటి ట్రేడింగ్‌లో ప్రభుత్వ రంగ (పీఎస్‌యూ) బ్యాంకింగ్ షేర్లు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 3 శాతానికి పైగా లాభపడింది. ఫైనాన్షియల్ సర్వీసెస్,ఆటో,రియల్టీ రంగాల షేర్లలోనూ కొనుగోళ్ల మద్దతు లభించింది. అయితే,ఐటీ, మీడియా రంగాల సూచీలు నష్టాలతో ముగిశాయి. బ్రాడర్ మార్కెట్లోనూ కొనుగోళ్ల జోరు కనిపించగా. నిఫ్టీమిడ్‌క్యాప్ 1.35 శాతం, స్మాల్‌క్యాప్ 1.69 శాతం చొప్పున లాభపడ్డాయి.అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పరిణామాలు దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్‌మధ్య శాంతిచర్చలుపురోగమిస్తున్నా యని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు భౌగోళిక ఉద్రిక్తతలను సడలించాయి.

## విశాఖ కిమ్స్‌లో స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి లోకేశ్



**విశాఖపట్నం, జూన్,9:**
రాష్ట్ర ఐటీ,మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ విశాఖపట్నంలో పర్యటించారు. స్టీల్ ప్లాంట్ అగ్నిప్రమాదంలో గాయపడి స్థానిక కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కార్మి కులను ఆయన పరామర్శించారు. ప్రమాద బాధితుల ఆరోగ్య పరి స్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## డీకే. శివకుమార్ యాపిల్ వీడియో వైరల్

- సగం తిన్న యాపిల్లను జనంపైకి విసిరిన డీకే శివకుమార్.. నెటిజన్ల ఆగ్రహం!
- కనకపుర పర్యటనలో ఘటన
- రాచరికపు పోకడలంటూ నెటిజన్ల విమర్శలు




**బెంగుళూరు,జూన్,9:**
కర్ణాటక ముఖ్యమంత్రి డీకే.శివకుమార్‌కు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన ఒక యాపిల్ పండును కొరికి, ఆ సగం తిన్న ముక్కను రోడ్డుపై ఉన్న జనం వైపు విసిరారు. దీనిపై ఆన్‌లైన్‌లో తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. శివకుమార్ తన సొంత నియోజకవర్గమైన కనకపుర పరిధిలోని హారహళ్లి ప్రాంతంలో పర్యటించినప్పుడు ఈ ఘటన జరిగింది. వందలాది యా పిల్ పండ్లు, పూలతో తయారు చేసిన ఓ భారీ 'గజమాల' ను క్రేన్ సహాయంతో ఆయనకు బహూకరించారు. ఆ సమయంలో వాహనంపై ఉన్న డీకే శివకుమార్, ఆ హారం నుంచి ఒక యాపిల్ పండును తీసి, నోటితో కొరికి జనం వైపు విసిరేశారు.

## పాక్‌పై అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలి: భారత్

- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చెలరేగిన హింస.. 30 మంది మృతి
- చౌకగా పిండి, విద్యుత్ కోరుతూ ప్రజల ఆందోళనలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత్
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం నిలదీయాలని పిలుపు
- ప్రజలపై పాక్ బలగాల ఊచకోత అని ఆరోపణలు...



**న్యూఢిల్లీ,జూన్,9:**
పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. నిరసనకారులపై పాకిస్థాన్ సాగించిన అణచివేత చర్యలకు గానూ, ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజం జవాబుదారీని చేయాలని ఆశిస్తున్నట్లు భారత్ మంగళవారం పేర్కొంది. జూన్ 7,8 తేదీల్లో రావల్‌కోట్‌లో భద్రతా బలగాలకు, జాయింట్ అవామీ యాక్షన్‌కమిటీ (జేఏఏసీ) మద్దతుదారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ హింసాకాండలో ఆరుగురు నిరసనకారులు, నలుగురు పోలీసులు,ఒక సామాన్య పౌరుడితో సహా 30 మంది మరణించగా,200 మందికి పైగా గాయపడ్డారు. సరసమైన ధరలకు గోధుమ పిండి, విద్యుత్ సరఫరా చేయాలని, రాజకీయ హక్కులు కల్పించడంతో పాటు తమ ప్రాంతంపై చూపుతున్న వివక్షను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏఏసీ అనే పౌర సమాజ కూటమి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే నిరసనలు ఉద్రిక్తంగా మారి హింసకు దారితీశాయి. నిరసనకారులే ముందుగా కాల్పులు జరిపారని, అందుకే తాము ఆత్మరక్షణ కోసం స్పందించాల్సి వచ్చిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నారు. అయితే, భద్రతా బలగాలే తమపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఊచకోతకు పాల్పడ్డాయని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో మృతుల సంఖ్య 150 నుంచి 200 వరకు ఉండవచ్చని వదంతులు వ్యాపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆంక్షలు విధించడంతో వాస్తవాలను ధృవీకరించడం కష్టంగా మారింది.



## హర్మ్యూజ్ జలసంధి వద్ద కుప్పకూలిన అమెరికా హెలికాప్టర్!

- ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఇద్దరు సిబ్బంది
- పైలట్లు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసిన ట్రంప్
- ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక ప్రాంతంలో ఘటన
- ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్న అధికారులు...

**న్యూఢిల్లీ,జూన్,9:**
అమెరికా సైన్యానికి చెందిన అపాచీ హెలికాప్టర్ హర్మ్యూజ్ జలసంధి సమీపంలో కుప్పకూలింది. ఈప్రమాదంలో హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని, వారికి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ధృవీకరించారు. న్యూయార్క్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ట్రంప్, "పైలట్లు క్షేమంగా ఉన్నారు, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు" అని పేర్కొన్నారు. ఈఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక నివేదికను మంగళవారం విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రపంచం చమురు రవాణాలో ఐదోవంతు వాటా కలిగినహర్మ్యూజ్ జలసంధి అత్యంత కీలకమైన ప్రాంతం. ఇరాన్,ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ ప్రమాదం సంభవించడం గమనార్హం.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

**- మర్కుక్ మండల ఎస్సై దామోదర్**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి**

**- భవనందాపూర్ సర్పంచ్ సత్తమ్మ నరేష్**



**మార్కుక్ జూన్ 09 (ప్రజాదర్బార్)**క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచినవారు ఎక్కువగా ఆనందపడకుండా ఓడినవారు బాధపడకుండా ముందుకు సాగాలని మర్కుక్ మండల ఎస్సై దామోదర్, మండల కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. గత వారం రోజుల నుండి ప్రవీణ్, భాస్కర్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలంలో మార్కుక్ మండల ప్రీమియర్ లీగ్ సీజన్ 8 క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం రోజు ఫైనల్ గా చేబర్తి ,గంగాపూర్ జట్లు తలపడగా గంగాపూర్ జట్టు విజయం సాధించింది. రన్నర్ అప్ గా చేబర్తి జట్టు నిలిచింది. ఈ టోర్నమెంట్ కు మొదటి బహుమతి 11000 రూపాయలు, రెండవ బహుమతి 5500 నగదును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ప్రధనం చేశారు. కప్స్ కు భావనందపూర్ సర్పంచ్ సత్తమ్మ రమేష్ అందజేశారు.ఈ టోర్నమెంటులో బెస్ట్ బ్యాట్స్ మెన్ జె. కరుణాకర్, బెస్ట్ బౌలర్ డి. హరిబాబు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల స్పోర్ట్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, మర్కుక్ గ్రామ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ప్రవీణ్, ఆర్గనైజర్స్ తులసి భాస్కర్, క్రీడాకారులు సంతోష్, బొగ్గట శ్రీకాంత్, నరేష్, కరుణాకర్, రమేష్, బాబు, రమేష్ , దుర్జన్ సింగ్, ఐలేని, విజయ్ సింగ్, ప్రవీణ్, బాలరాజ్, మల్లేష్, హర్ష వర్ధన్, ఇరు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయ వసతి గృహ నిర్మాణానికి రూ. 20 లక్షల భారీ విరాళం

**- దాతలను సన్మానించిన ఆలయ ఈఓ పురేందర్ కుమార్**



**గద్వాల,జూన్ 9 (ప్రజాదర్బార్):**నడిగడ్డ భక్తుల ఇలవేల్పుగా పేరుగాంచిన గద్వాల పట్టణ పరిధిలోని జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన వసతి గృహ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ నిర్మాణ కార్య క్రమానికి గాను బెంగళూరు పట్టణానికి చెందిన విశ్వనాథం కుటుంబ సభ్యులు రూ. 20 లక్షల భారీ విరాళాన్ని మంగళవారం ఆలయ అధికారులకు అందజేశారు.?ఈ సందర్భంగా విశ్వనాథం కుటుంబ సభ్యులు ఆలయాన్ని సందర్శించి, శ్రీజములమ్మ అమ్మవారికి మరియు పరశురామ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.ఆలయ అభివృద్ధికి, దూరప్రాంతాల నుండి వచ్చే భక్తుల వసతి కొరకు ఇంతటి భారీ విరాళాన్ని అందజేసిన దాత విశ్వనాథం కుటుంబ సభ్యుల ఉదారతను ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆలయ మర్యాదలతో వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు.?ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ఆర్.డి. ఓ కు వినతి పత్రం అందించిన

# మెట్ పల్లి 12వ వార్డు కాలనీవాసులు



**మెట్పల్లి టౌన్ జూన్ 09 (ప్రజా దర్బార్)** మెట్ పల్లి ఎస్ ఆర్ ఎస్ పి ల్యాండ్ సర్వే నెంబర్ 1338 సర్వే లొ అధికారులు సర్వే చేయకుండా సర్వే చేసినట్టు స్కెచ్ వేసి కోర్టుకు సమర్పిస్తున్న దాన్ని ఆపి రి సర్వే చేసి మమ్మలిని ఆదుకోవాలని 12వ వార్డు కాలనీవాసులు ఆర్డిఓ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ. మేము గత 40 సంవత్సరాల నుండి డిడినగర్ కాలనీలో నివసిస్తున్నాము. మా కాలనీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, పేద, బడుగు, బలహీనత మధ్య తరగతి ప్రజలు నివసిస్తూ జీవనం సాగిస్తునాం . మాకు మెట్ పల్లి మున్సిపాలిటీ ఇంటి నెంబర్ జారీ చేసిన తర్వాత మేము మెట్ పల్లి మున్సిపాలిటీకి ఇంటి పన్ను కడుతున్నాము. మాకు ప్రభుత్వం తరఫున సీసీ రోడ్లు వేయించడం జరిగినది కరెంటు మీటర్లు ఇవ్వడం జరిగినది డ్రైనేజీ వేయించడం జరిగింది మిషిన్ భగీరథ కనెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి లేని ఇబ్బంది గత కొన్ని రోజుల నుంచి మాకు ఇబ్బంది పెడుతున్న వ్యక్తి పైఅధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మాకు ఇక్కడే రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఇక్కడి ఇంటి నెంబర్ల పైనే వచ్చాయి. ఇప్పుడు వచ్చి ఇబ్బంది పెడుతున్న వ్యక్తి. కూలీ నాలి చేసుకుంటే తప్ప రోజు గడవని పరిస్థితి మాది రెక్కాడితే కాని డొక్కాడని వారిమీ మేము ఇప్పుడు వచ్చి మా ఇండ్లను సర్వే చేయకుండా చేసినట్టు కోర్టుకు సమర్పించి కూలగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఉన్న కాస్తంత గూడు పోతే మా బతుకులు శరణమేన? కావున ఉన్నతాధికారులు స్పందించి సర్వేనెంబర్ 1338 రి సర్వే చేయించి మా గోడు అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని కోరుతున్నాము. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు కాలనీవాసులు ఏరియా మజీద్ సదర్ చంద్ పాషా, మాజీ కౌన్సిలర్ పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో గంజాయి విక్రయ దందా గుట్టురట్టు

**-ముగ్గురు నిందితుల అరెస్టు, 250 గ్రాముల గంజాయి స్వాధీనం**



**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 9:**తుర్కపల్లి ఎస్ఐ మహమ్మద్ తఖియుద్దీన్ తన సిబ్బందితో కలిసి రాంపూర్ గ్రామ శివారులో నిర్వహించిన తనిఖీల్లో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు.పోలీసుల విచారణలో కర్కపట్ల ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి తుర్కపల్లి పరిసరాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.నిందితులు గిరిమిల్ల సాయి మధు (20),పసుల లింగస్వామి (19),సయ్యద్ జావీద్ (20)గా గుర్తించారు.వారి వద్ద నుంచి 250 గ్రాముల గంజాయి,ఒక పల్సర్ బైక్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ తఖియుద్దీన్ మాట్లాడుతూ గంజాయి విక్రయాలు,వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కేసును యాదాద్రి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్,డీఎస్పీ పి.శ్రీనివాస్ నాయుడు ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్ పర్యవేక్షణలో ఛేదించినట్లు తెలిపారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యామ్నాయ గోదాం ఏర్పాటు



**దౌల్తాబాద్,జూన్ 9 (ప్రజాదర్బార్):**యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళు కొనసాగుతున్న నేపథ్యంలో హైమద్ నగర్ మిల్లులో స్టోరేజ్ సామర్థ్యం పూర్తిగా నిండిపోవడంతో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. దీని భాగంగా రాయపోల్ మండలం రామారం శివారులోని మహాదేవ్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో తాత్కాలిక గోదాం ఏర్పాటు చేసి ధాన్యం దిగుమతి చేసుకునే ఏర్పాట్లు చేశారు. ఈ నిర్ణయంతో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునే అవకాశం కలిగిందని తెలిపారు. రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, మాచిన్‌పల్లి సర్పంచ్ నాగరాజు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మా కుమారునికి ప్రాణ హాని ఉంది : రక్షణ కల్పించండి

**-మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన వృద్ధ దంపతులు**



**హైదరాబాద్, జూన్ 09 (ప్రజా దర్బార్) :** చర్లపల్లి–ఘట్‌కేసర్ రైల్వే మార్గంలో ఈ ఏడాది జనవరి 31న తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని విజయరెడ్డి అత్తమామలు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. తమకు, తమ కుమారుడు సురేందర్‌రెడ్డికి ప్రాణహాని ఉందంటూ భగవంత్‌రెడ్డి, సులోచన దంపతులు కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తమ కోడలు మరణించిన అనంతరం ఆమె తల్లి పుష్ప, సోదరుడు చిరంజీవి తమ కుమారుడు కష్టపడి సంపాదించిన ఆస్తులపై కన్నేశారని వారు ఆరోపించారు. ఇంట్లో ఉన్న బంగారం, వెండి ఆభరణాలతో పాటు రూ.1.5 కోట్ల నగదు, పలు స్థలాల పత్రాలను తీసుకెళ్లారని ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నించగా స్థానిక రౌడీషీటర్ లతో బెదిరింపులకు పాల్పడుతున్నారని వృద్ధ దంపతులు ఆరోపించారు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. వృద్ధులమని కూడా చూడకుండా రౌడీ షీటర్ తమను హత్య చేస్తానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు తమ కుమారుడు సంపాదించిన నగదు, ఆస్తులకు సంబంధించిన అంశాల్లో న్యాయం జరిగేలా పోలీసులను ఆదేశించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను కోరారు.

# ఫర్టిలైజర్ షాపులలో విస్తృత తనిఖీలు..!

**- నకిలీ విత్తనాలు, అధిక ధరల విక్రయాలపై కఠిన చర్యలు..!!**

**- హుస్నాబాద్ ఎస్సై, పి. లక్ష్మారెడ్డి**



**హుస్నాబాద్ జూన్ 9 (ప్రజాదర్బార్);**హుస్నాబాద్ మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ, ఎస్సై పాకాల లక్ష్మారెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు. రైతులకు నాణ్యమైన సన్న రకం వడ్ల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాల విక్రయం లేదా ఎరువులు,పురుగుమందులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా ప్రతి షాపులో స్టాక్ బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను ఉల్లంఘించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ: లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జూన్ 9. ప్రజాదర్బార్:** –పేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ శివారు ప్రాంతంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ సముదాయాన్ని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇండ్ల ప్రారంభోత్సవ సన్నద క ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.గతంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులన్నీ సంపూర్ణంగా పూర్తి అయ్యాయని, త్వరలోనే రాష్ట్ర మంత్రుల సమక్షంలో అర్హులైన అధ్యాయాలకు ఇండ్లను అధికారికంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని ప్రభుత్వాల లక్ష్యంతో గత కొంతకాలంగా నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో మూడుసార్లు ప్రత్యేక నిధులను కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూజించకుండా పేదలకు ఇండ్ల ఆశ చూపి కనీసం వసతులు కల్పించకుండా ఓట్ల కోసం డ్రా సిస్టం నాటకంతో రాజకీయం చేసిందన్నారు. మంత్రులు, అధికారుల సహకారంతో నిత్యం పర్యవేక్షిస్తూ ప్రత్యేక నిధులతో ప్రమాణాలతో కూడిన వాటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేసిందన్నారు. త్వరలోనే రాష్ట్ర మంత్రుల సమక్షంలో లబ్ధిదారులకు వాటిని పారదర్శకంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, చిలుకూరి అభినవ్ తదితరులున్నారు.



# జపాన్ కరాటే అసోసియేషన్. ఇండియా షోటో కన్ స్టైల్ గ్రేడింగ్ లో ప్రతిభను చూపిన విద్యార్థులు



**చండూరు జూన్ 9 ( ప్రజా దర్బార్)** జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా. షొటోకన్ స్టైల్. బెల్ట్ గ్రేడింగ్ లో చండూరు విద్యార్థులు తమ యొక్క కరాటే నైపుణ్యం ప్రదర్శించుకున్నారు. మంగళవారం నిర్వహించిన చండూర్ జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు కోడి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ. పాల్గొని మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతగానో దోహద పడుతుందని, ప్రతి ఒక్కరూ శిక్షణలో పాల్గొనాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతరాజు మల్లేష్,మారగోని ఆంజనేయులు, గ్రాండ్ మాస్టర్ రాపోలు సుదర్శన్, కరాటే మాస్టర్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారు కరాటే శిక్షణ మాస్టర్ కారింగు రవి ని అభినందించారు. అనంతరం కరాటే శిక్షణ మాస్టర్ కారింగు రవి మాట్లాడుతూ ఆగస్టులో నిర్వహించే ఇంటర్నేషనల్ జపాన్ కరాటే టోర్నమెంట్ క్యాంపుకు తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు,సెలక్ట్ అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు.

# కులగణనలో డాటా ఎంట్రీ ఆపరేటర్స్ కు వేతనం చెల్లించండి



**వికారాబాద్ జిల్లాప్రతినిధి,జూన్09(ప్రజాదర్బార్)**2024 –కులగణనలో డాటా ఎంట్రీ ఆపరేటర్స్ గా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించాలని పిఆర్టియు టీఎస్ వికారాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. పిఆర్టియు టీఎస్ వికారాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అందుకు కమీషనర్ సానూకూలంగా స్పందించి డేటా ఆపరేటర్స్ గా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ వికారాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, రాష్ట్ర బాధ్యులువేణుగోపాల్ ,జిల్లా బాధ్యులు చంద్రమౌళి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో విద్యుత్ పనుల ప్రారంభం

### -పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ జూన్ 9** :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విద్యుత్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి,పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.టీజీ ఎస్పీడీసీఎల్ సర్కిల్ పరిధిలోని అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.భువనగిరి పట్టణంలోని ఓంకార్ థియేటర్ పక్కన రూ.5.83 కోట్లతో నిర్మించిన సర్కిల్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.అలాగే భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో రూ.2.67 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను రిమోట్ ద్వారా ప్రారంభించారు.ఈ సబ్‌స్టేషన్ ద్వారా సుమారు 1,279 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ అందనుంది.అదేవిధంగా భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో స్టోర్ కాంప్లెక్స్ నిర్మాణానికి,వలిగొండ మండలం నర్సాపూర్ గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వాల వల్ల రాష్ట్రంపై భారీ అప్పుల భారం ఉన్నప్పటికీ పన్నులు పెంచకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంపై రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూనే ఏటా అసలు,వడ్డీలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలో 18,546 మెగావాట్ల రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్ ఉన్నప్పటికీ నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని చెప్పారు.విద్యుత్ సంస్థలను బలోపేతం చేస్తూ బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామని తెలిపారు.ప్రతిపక్షాల విమర్శలను ప్రజలే గమనిస్తున్నారని అన్నారు.అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నూతన సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.ఇప్పటికే పలు సబ్‌స్టేషన్లు మంజూరు కాగా,త్వరలో మరిన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.భువనగిరి సర్కిల్ కార్యాలయం ప్రారంభం సంతోషకరమని పేర్కొన్నారు.తదుపరి శాసనమండలి సభ్యుడు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతులకు అవసరమైన విద్యుత్



సదుపాయాలు మెరుగుపడేలా కొత్త సబ్‌స్టేషన్లు ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ పాటిల్ ఐఏఎస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి,పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,చీఫ్ ఇంజనీర్ బాలస్వామి,విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేష్,డీఈ లు వెంకటేశ్వర్లు,మల్లిఖార్జున్,సుధీర్ కుమార్,ఏడీలు,ఏఈలు,ఇతర అధికారులు,సిబ్బంది,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## దుబాయ్‌లో రోడ్డు ప్రమాదం.. నమిలికొండ వాసి మృతి



**కొడిమ్యాల /జగిత్యాల/ జూన్ 09 (ప్రజా దర్బార్).** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీం (51) దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబ పోషణ కోసం కూలి పనులు చేస్తూ జీవించిన సలీం, మెరుగైన ఉపాధి కోసం మూడు నెలల క్రితం దుబాయ్‌కు వెళ్లాడు. అయితే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని ఆశలు అర్థాంతరంగా ముగిశాయి.మృతుడికి భార్య గోరిభి, కుమార్తె కరియ, కుమారులు షాదుల్లా, చిన్న కరీం ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న సలీం మృతితో భార్యాభిడ్డలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్తులను కలచివేస్తున్నాయి. సలీం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, దాతలు సహకరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. విదేశాలకు ఉపాధి కోసం వెళ్లిన కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థాన చైర్మన్ గా యండపల్లి



**చింతకాని :** చింతకాని మండల కేంద్రంతో గల శ్రీచెన్న కేశవ స్వామిదేవాలయ నూతన పాలక మండలిని ఏర్పాటు చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ గా యండపల్లి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గా కొమ్మిన్ని రామారావు, పెద్దగొండ్ల వెంకటనారాయణ, కొడవకంటి రాంబాబు, తూము భిక్షం, పగిడిపల్లి నవత, బండి తిరపయ్య లను నియమించింది. ఈ సందర్భంగా చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి చైర్మన్ గా నియమించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ గా ఆలయ అభివృద్ధి కోసం కృషిచేస్తూ భక్తులకు సేవలందిస్తానన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కై పోరాటం

### - ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి



**తొర్రూరు టౌన్ మహబూబాబాద్ జూన్ 09 (ప్రజాదర్బార్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న వేల మంది కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పేర్కొంటూ ఒక కరపత్రాన్ని మంగళవారం తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద విడుదల చేశారు. అనంతరం కొత్తపల్లి రవి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో గ్రామపంచాయతీ కార్మికులను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్లక్ష్యానికి నిరసనగా కొద్ది జీతం పని బారెడు అన్న చందంగా కార్మికుల పరిస్థితి మారిందన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకుఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గ్రామపంచాయతీ కార్మికులకు ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. ప్రభుత్వాల ఈ నిర్లక్ష్యాన్ని పంచాయతీ కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు కూడా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భాగంగా ఈనెల 13 వరకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు 13న ఎంపీడీవోలకు 22న కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా లిటీ యూసీఐ తోరూర్ ఏరియా అధ్యక్షుడు శ్రీరామ్ పుల్లయ్య, జిపి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు, రాష్ట్ర నాయకులు గాదరబోయిన సంతోష్ మండల అధ్యక్షుడు గుండాల సోమ నరసయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి





**చింతలపాలెం ప్రజాదర్బార్**చింతలపాలెం మండల పరిధిలోగో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చింతలపాలెం మండల ఇంచార్జి చింతిరాల బాల చంద్రుడు అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా, చైతన్య పరచాలని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్య బృందం కృషి చేయాలని సూచించారు. అదే క్రమంలో జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని సూచించారు. మే 25 నుండి జూలై 5 వరకు జరిగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమెస్పీ జిల్లా, మండల నాయకులు చిలక యేసు, చింతిరాల రామారావు, బొంగరాల వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షుడు అమరారపు నాగేశ్వరరావు, పిచ్చయ్య , నవీన్, కందుకూరి వెంకటేశ్వర్లు, చింతిరాల నాగేశ్వరరావు, నూకపంగు గోపి, సురేష్, చిన్న నాగేశ్వరరావు, చింతిరాల రాజు, కందుకూరి బాలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## విద్య,ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారమే ఎస్టియూ లక్ష్యం

### - ఎస్టియూ జిల్లా కార్యదర్శి కొరవి సుధాకరా చారి



**తొర్రూరు రూరల్ మహబూబాబాద్ జూన్ 09 (ప్రజాదర్బార్):** విద్య ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియు టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొరవి సుధాకరా చారి అన్నారు. ఎస్టియూ 80వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎస్టియూ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్టీయూలోని సీనియర్ కార్యకర్తలను శాలువాల కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ఎస్టీయూ 80 సంవత్సరాల ప్రస్తావనాన్ని పూర్తి చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఈ సంఘం 1947లో స్థాపించబడిందని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు, పదోన్నతలు, సేవా భద్రత వంటి అంశాలపై అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. విద్యారంగంలో వచ్చిన అనేక మార్పులు, సంస్కరణలో ఎస్టియు కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ లో రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సిని ప్రకటించి ఉద్యోగులకు మెరుగైన పిఆర్సిని అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్ టి యూ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం విజయ్ కుమార్, చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, గుంటుక శ్రీనివాస్, హరికృష్ణ చారి, ఎస్టియూ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ద్వారా ఆరోగ్య భారత్ నిర్మాణానికి కృషి చేయాలి : డాక్టర్ కె. రజని ప్రియ



**అల్వాల్, జూన్ 9:** యోగ ద్వారా ఆరోగ్య భారత్ నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ కె. రజని ప్రియ అన్నారు. మంగళవారం అల్వాల్ పట్టణంలోని విబిఆర్ గార్డెన్లో పతంజలి యోగ సమితి, భారత్ స్వామీ మంత్రస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా జూన్ 21న ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. మన దేశంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాలు యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి భారతీయుడు గర్వపడాల్సిన విషయమని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో యోగాను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే యోగ దినోత్సవ కార్యక్రమానికి యోగ సాధకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆరోగ్య భారత్ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. యోగ ముఖ్య శిక్షకుడు వస్తరి శివుడు మాట్లాడుతూ ఆహార నియమాలు, మానసిక మరియు శారీరక ఆరోగ్య పరిరక్షణకు యోగ ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సామాజిక సేవకుడు భోగా విష్ణుమూర్తి, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా పని చేయాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి






**సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూన్ 09 (ప్రజాదర్బార్)**పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా పని చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ డిస్టిక్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, జిల్లా కలెక్టర్ హైమావతి, వివిధ కోర్ట్ ల జడ్జిలు, పబ్లిక్ ప్రాసిక్యూషన్ లాయర్లు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లాలో సివిల్ మరియు క్రిమినల్ కేసుల పెండింగ్ పైన చర్చించారు. చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసులు పూర్తి చెయ్యమన్నారు. అలాగే ఈ నెల 20న జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసుల పరిష్కార విషయంలో వేగం పెంచి రాష్ట్రంలోనే అత్యధిక కేసులు పరిష్కారంలో ముందు వరసలో ఉండే విదంగా న్యాయ, పోలీస్ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అందరూ అధికారులు సమన్వయంతో పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా పని చేయాలని ఆదేశించారు.

## స్ఫూర్తిగా తీసుకోండి... ఉన్నతంగా ఎదగండి



**ప్రజా దర్బార్ తిరుమలగిరి జూన్ 9** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ వి ఎస్ ఫంక్షన్ హాల్ లో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డుల ప్రధానోత్సవం లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఇంజనీర్లుగా డాక్టర్లు సైంటిస్టులుగా ఉన్నత స్థానాల ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో అశోక్ ఎంఈఓ లు శాంతయ్య, ప్రభాకర్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర జనార్ధన్ మూల అశోక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, కందుకూరి లక్ష్మయ్య, తిరుమణి యాదగిరి,బత్తుల శ్రీను, కేసీడి వెంకటరెడ్డి, మూలరాజు,పత్తేపురం సుధాకర్,వివిధ గ్రామాల సర్పంచులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనంగా సన్మానం

**- అటవీ శాఖ అధికారికి ఘనంగా సన్మానం**
**- మీ సేవలు మేము మరవలేనిది మీరు ఎక్కడున్నా ఇలానే ఉండాలి - మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం**



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 09 (ప్రజాదర్బార్ ):**-అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో అబ్బుగూడెం గ్రామంలో ఫారెస్ట్ బిటు ఆఫీసర్ వై అరుణ కుమారి అబ్బుగూడెం గ్రామం లో 2021-నుండి 2026 వరకు ఐదు సంవత్సరాల మూడు నెలలు వీధిలో నిర్వహించారు బదిలీపై వెళ్తున్న బిటు ఆఫీసర్ కి అబ్బుగూడెం గ్రామస్తులు మాజీ సర్పంచ్ కురం కృష్ణ ఆధ్వర్యంలో సల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మరకాల లక్ష్మారెడ్డి, అర్చన అప్పారావు, మిద్దె సీతారాములు, పాండ్ల రాజు, చింతల మహేష్, పాండ్ల నాగరాజు, పిట్ల కృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ గుడికి రూ.20 వేల ఆర్థిక చేయూత

**- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**
**- డోర్నకల్ ఆర్.సి ఇంచార్జ్ ఎన్ పుష్ప**



**మహబూబాబాద్ జూన్ 09 (ప్రజాదర్బార్):** డోర్నకల్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ గుడి నిర్మాణానికి మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ రూ.20,000 ఆర్థిక సహాయాన్ని ఆలయ నిర్వహణ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై భక్తులకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ, సామాజిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యు ప్యాట్నీ, సకినాల వెంకన్న, పచ్చిపాల మల్లేశం, పడాల యాకేష్, బోడి యోగేష్, ఎల్లావుల శివ, గణేష్, పచ్చిపాల శివ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా వాసులు మృతి

**- ఏడుగురు మృతి.. వీరిలో ముగ్గురు తెలంగాణ ప్రవాసీలు - మృతులలో ముగ్గురు జగిత్యాల జిల్లా వాసులు**



**జగిత్యాల ప్రతినిధి జూన్ 09 (ప్రజా దర్బార్)** దుబాయిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం జగిత్యాల జిల్లాలో విషాద ఛాయలు నింపింది. ఎమిరేట్స్ రహదారిపై కార్మికులతో వెళ్తున్న మినీ బస్సు సాంకేతిక లోపంతో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు తెలంగాణ ప్రవాసులు ఉండటం జిల్లావాసులను కలిచివేసింది. కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీం (51), మల్యాల మండలం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి తిరుపతి గౌడ్ (42), మెట్‌పల్లి గాజులపేటకు చెందిన అబ్దుల్ రఫీఖ్ (37) ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడగా, కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు భారత కాన్సులేట్ అధికారులు కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

# అయిజలో భారీ గోదాముల నిర్మాణం

**- 2 ఎకరాల్లో 3 కోట్ల వ్యయంతో పనులు!**



**అయిజ జూన్ 9,( ప్రజా దర్బార్):**జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో నియోజకవర్గంలో పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. ఇందులో భాగంగా అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని 2 ఎకరాల స్థలంలో కొత్త గోదాముల నిర్మాణానికి ఎన్ సి సి ఎఫ్ అధికారులు పచ్చజెండా ఊపారు. 2500 మెట్రిక్ టన్నుల (50,000 బస్తాలు) కెపాసిటీతో రెండు గోదాములు, సుమారు రూ. 3 కోట్ల అంచనాతో నిర్మాణం.ఎఫ్ సి ఐ మరియు డబ్ల్యూ డి ఆర్ ఎ నిబంధనల ప్రకారం అత్యాధునిక సదుపాయాలు, సీసీ కెమెరాల నిఘా. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే 6 నెలల్లోపు నిర్మాణం పూర్తి చేసి సొసైటీకి అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈ భూమిని పరిశీలించిన వారిలో ఎన్ సి సి ఎఫ్ అధికారులు వినయ్, యశ్వంత్, జిల్లా సహకార శాఖ ఏఆర్ మహేష్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఏ ఏ ఆర్ కే ఫౌండేషన్ స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్

**అల్వాల్, జూన్ 9 (ప్రజాదర్బార్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత విద్య కొనసాగించేందుకు సహాయం అందించాలనే లక్ష్యంతో ఏ ఆర్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ జూన్ 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి బొల్లారం రైల్వే గేట్ సమీపంలోని ఏ ఆర్ కే హోమ్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించబడుతుందని. కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్‌తో పాటు ప్రముఖులచే మోటివేషన్ స్పీచ్, ఫలితాల ప్రకటన, అర్హులైన విద్యార్థుల స్కాలర్‌షిప్ ఎంపిక కార్యక్రమాలు జరుగనున్నాయని మంగళవారం మీడియాకు ప్రకటన ద్వారా వెల్లడించారు. విద్యార్థులు తప్పనిసరిగా 10వ తరగతి మార్కుల మెమో జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. పాల్గొనే విద్యార్థులకు భోజన వసతి కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో 500కు పైగా మార్కులు సాధించి ఆర్థిక సహాయం అవసరమైన విద్యార్థుల వివరాలను గూగుల్ ఫారం ద్వారా నమోదు చేయించాలని కోరారు. వివరాలకు మెహర్‌బాబా 9989969988 ను సంప్రదించవచ్చని వివరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-తుర్కపల్లి మండలంలో బడిబాట కార్యక్రమం నిర్వహణ**




**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 9:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఉపాధ్యాయుడు పలుగుల సతీష్ కుమార్ అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి,దయ్యం బండ తండ గ్రామాల్లో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్య కొనసాగించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విధానాన్ని తగ్గించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీరవెల్లి హరిత,ఆదరాసుపల్లి వెంకటలక్ష్మి,సీఆర్పీ పెద్దాకుల భాస్కర్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**-భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నేత ఈర్ల రాహుల్**

**భువనగిరి,ప్రజాదర్బార్ జూన్ 9:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాహుల్ కోరారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద,గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. దీంతో కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. జిల్లా కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేస్తే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**దౌల్తాబాద్, జూన్ 9 (ప్రజా దర్బార్ )**మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు ఆదేశాల మేరకు దౌల్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు లావణ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన పోతుల నాగరాజుకు రూ.45 వేల చెక్కు, పోతుల లక్ష్మికి రూ.19,500 చెక్కు, ముత్యంపేట గ్రామానికి చెందిన బండి అంజయ్యకు రూ.9,500 చెక్కు, హైమద్ నగర్ గ్రామానికి చెందిన షేక్ మొయిన్‌కు రూ.7,500 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందడం ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఉపసర్పంచ్ కరుణాకర్, మండల ఉపాధ్యక్షుడు స్వామి, సీనియర్ నాయకుడు కనకరాజు, మాజీ బూత్ అధ్యక్షుడు గణేష్ స్వామి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను గిరిజన యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలి..

**- అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్**



**కుల్కచర్ల,జూన్ 09(ప్రజాదర్బార్)**గిరిజన యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ (లోకల్ బాడీ)పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ నగరంలో నిర్వహించే నైపుణ్య శిక్షణ కోసం గిరిజన యువతి యువకులు బయలుదేరారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ (లోకల్ బాడీ) మాట్లాడుతూ గిరిజన యువకులు ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కంప్యూటర్ శిక్షణ, ఎలక్ట్రికల్, టైలరింగ్, హాస్పిటాలిటీ తదితర రంగాల్లో 3 నెలల శిక్షణలో రాణించాలన్నారు. గిరిజన యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆసక్తి గల వారు సంబంధిత అధికారులను ఫోన్ నెంబర్ 8464006666 ఏ9959293604లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ కమలాకర్ రెడ్డి, నైపుణ్య శిక్షణ నిర్వాహకులు,కుల్కచర్ల మండల ఇన్చార్జి రాథోడ్ రాజేందర్ నాయక్,గిరిజన యువతి, యువకులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని కోనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం..

**- బిఆర్ఎస్ మట్టిపల్లి వెంకట్**



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**కల్లాలల్లో వున్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని బి ఆర్ ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ ఆరోపించా రు ఆయన మంగళవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలతో ధాన్యము తడిసి రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి, అధికారులు మట్నద్దు నిద్ర పోతున్నారని ఆయన ఆరోపించారు ,
దాదాపు రెండు నెలలుగా ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని రైతులు కాపాడుకుంటూ వస్తున్నారు. రైతులు నార్లు పోసేవరుకు కూడ ప్రభుత్వం కోనుగోలు చేయకపోవడం సిగ్గు చేటు అని వారు అన్నారు, రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో ధన్యాము పూర్తిగా తడిసి మట్నలకలు వస్తున్నాయని ఇదే అదునుగా చూసి మిల్లర్ లు రైతులు నుండి కటింగ్ పేరుతో కింటాకు 4కేజీలను తరుగు పేరుతో దోచుకుంటున్నారని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే తరుగు లేకుండా కోనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .



# భట్టి పర్యటన వేళ బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**-అక్రమ నిర్బంధమంటూ పార్టీ నేతల ఆరోపణ**

**భువనగిరి,ప్రజాదర్బార్ జూన్ 9:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా భువనగిరిలో పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నించకుండా అడ్డుకునేందుకే తమ నాయకులను నిర్బంధించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఖాజా అజీమొద్దీన్,పెంట నితీష్ తో పాటు పలువురు నాయకులను భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ చర్యను బీఆర్ఎస్ నేతలు ఖండించారు.

# పథకాల అమలులో వేగం పెరగాలి

**-జిల్లా అభివృద్ధిపై దిశ సమావేశంలో ఎంపీ చామల కిరణ్ రెడ్డి సూచన**




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,జూన్ 9:**సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు సమర్పించారు. ఈ సందర్భంగాఎంపీ చామల మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్ర మాలనువేగవంతం చేయాలని,నిధులు సద్వినియోగం చేయాలని సూచించా రు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి,వైస్ చైర్మన్ మంజుల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబు రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో సమస్యలు లేకుండా చూస్తాం

**- మున్సిపల్ చైర్ చైర్ పర్సన్ గడ్డం అనన్య**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్09 (ప్రజాదర్బార్)** వికారా బాద్ మున్సిపల్ పరిధిలో నెలకొని ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తా మని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య అన్నారు. మం గళవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశము మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య అధ్యక్షతన మునిసిపల్ కమిషనర్ గంగుల విక్రమ సింహా రెడ్డి ,వైస్ చైర్ పర్సన్ అర్థ సుధాకర్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు మరియు అన్ని విభాగల ముఖ్య అధికారులు పాల్గొనగా పురపాలక కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగింది. ఇట్టి కౌన్సిల్ సాధారణ సమావేశంలో 22 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులందరు ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడు తూ...వర్షా కాలం దృష్ట్యా పురపాలక సంఘ పరిధిలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చూడాలని మరియు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యలను వార్డు అధికారులు కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారించాలని అధికారు లను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు ఉన్నారు.

**దక్షిణ మధ్య రైల్వే**
మమ్మల్ని ✕ @ SCRailwayIndia అనుసరించండి
ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడగలరు

**ఇ-టెండరు ప్రకటన నం. C-SG-PT-IPMPLS-SC-NED-02, తేది.05.05.2026 కు సవరణ నం.2, తేది.05.06.2026**
PUB/350

భారత రాష్ట్రపతి తరపున Dy. CSTE/ Projects/ Tele/ SC వారు దిగువ తెలిపిన పని కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

**1. టెండరు నం. మరియు తేది:** C-SG-PT-IPMPLS-SC-NED-02, తేది: 05.05.2026, (సవరణ నం.2, తేది:05.06.2026) **పని పేరు:** దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ మరియు నాందేడ్ డివిజన్లలో IP-MPLS ఏర్పాటు కొరకు టెలికమ్యూనికేషన్ పనులు. **అంచనా ప్రాజెక్ట్ వ్యయం:** రూ.16,23,90,243.96. **బిడ్ సెక్యూరిటీ:** రూ.32,47,800, **పని పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **బిడ్ ముగింపు తేది (బిడ్ గడువు తేది):** 22.06.2026న 11.00 గం.లకు. **బిడ్ తెరుచు తేది:** 22.06.2026న 11.00 గం.ల తర్వాత, **ఆఫర్ చెల్లుబాటు:** బిడ్ ముగింపు తేదీ నుండి 120 రోజులు. **టెండరు బుక్‌లెట్ ధర:** రూ.0/- **బిడ్ ముగింపు తేది పొడగింపుకు కారణం:** బిడ్డర్ల అభ్యర్థన మేర.

అన్ని బిడ్డింగ్‌లు ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉన్నవి. ఈ టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమ తించబడవు.
తదుపరి వివరాలను www.ireps.gov.in లో చూడవచ్చును.
**డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికం ఇంజనీర్/ ప్రాజెక్ట్స్/ టెలి/ సికింద్రాబాద్**

**ఇ-టెండరు ప్రకటన నం. C-SG-PT-IPMPLS- BZA-GTL-GNT-03, తేది.05.05.2026కు సవరణ నం.2, తేది.05.06.2026**
PUB/351

భారత రాష్ట్రపతి తరపున Dy. CSTE/ Projects/ Tele/ SC వారు దిగువ తెలిపిన పని కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

**1. టెండరు నం. మరియు తేది:** C-SG-PT-IPMPLS-BZA-GTL-GNT-03, తేది: 05.05.2026, (సవరణ నం.2, తేది:05.06.2026) **పని పేరు:** దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ, గుంతకల్ మరియు గుంటూరు డివిజన్లలో IP-MPLS ఏర్పాటు కొరకు టెలికమ్యూనికేషన్ పనులు. **అంచనా ప్రాజెక్ట్ వ్యయం:** రూ.31,18,34,709.27/- **బిడ్ సెక్యూరిటీ:** రూ.62,36,700/- **పని పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **బిడ్ ముగింపు తేది (బిడ్ గడువు తేది):** 22.06.2026న 11.00 గం.లకు. **బిడ్ తెరుచు తేది:** 22.06.2026న 11.00 గం.ల తర్వాత, **ఆఫర్ చెల్లుబాటు:** బిడ్ ముగింపు తేదీ నుండి 120 రోజులు. **టెండరు బుక్‌లెట్ ధర:** రూ.0/- **బిడ్ ముగింపు తేది పొడగింపుకు కారణం:** బిడ్డర్ల అభ్యర్థన మేర.

అన్ని బిడ్డింగ్ భారతీయ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉన్నవి. ఈ టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు.
తదుపరి వివరాలను www.ireps.gov.in లో చూడవచ్చును.
**డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికం ఇంజనీర్/ ప్రాజెక్ట్స్/ టెలి/ సికింద్రాబాద్**
A418

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్ లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

# గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం

### - నిరుపేద పూరిగుడిసెపై తాగునీటి ట్యాంకు నీళ్లు పారుతున్న వైనం



**మునగాల,జూన్ 09(ప్రజా దర్బార్)**గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో నిరుపేద కుటుంబానికి చెందిన పూరి గుడిసె పై నిత్యంతాగునీటి ట్యాంకు నీరు నిండి పైనుండి పడుతూ ఇల్లు మొత్తం బురద మయంగా మారుతు, ఇంట్లో కుటుంబ సభ్యులు నివసించలేని దయనీయ పరిస్థితి మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఒక నివాసంలో నెలకొని ఉంది. మంగళవారం బాధితులు వెంగళం విశ్వనాథ చారి దంపతుల తెలిపిన వివరాల ప్రకారం, కలకోవ గ్రామంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే తన సొంత భూమిలో తాను ఏర్పాటు చేసుకున్న పూరి గుడిసె పక్కన గ్రామ పంచాయతీకి చెందిన మంచినీటి ట్యాంకు ఉన్నదని, ప్రతిరోజు గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఇట్టి మంచినీటి ట్యాంకును నీటితో నింపే సందర్భంలో గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా రోజు ఉదయం సాయంత్రం ట్యాంకు పూర్తిగా నిండిపోయి, నీళ్లు పొంగిపొర్లుతూ గంటలసేపు నీరు వృధాగా ట్యాంకు పైనుండి తమగుడిసె పై మరియు తమ ఇంటి ఆవరణలో పడుతూ తాము ఇంటిలో ఉండలేని పరిస్థితి దాపురించిందని తద్వారా తమ ఇంటి పరిసరాలు బురదమయంగా తయారై తాము ఇంటిలో ఉండలేని పరిస్థితి నెలకొంటుందని వెంగళం విశ్వనాథం దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీవనాధారంగా ఉన్న మేకల పెంపకానికి సైతం తాగునీటి ట్యాంకు నుండి వచ్చే వృధా జలాల బురదతో ఇంటిలో మేకలను సైతం పెంచుకునే పరిస్థితి లేకుండా పోయిందని, ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు పాలకవర్గం దృష్టికి తమ సమస్యను తీసుకుపోయినప్పటికీ తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ఇంటి పక్కనే ఉన్న మంచినీటి ట్యాంకు వృధా జలాలు తమ ఇంటిపై పడి తమ ఇంటి పరిసరాలు వరదమయంగా కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ధాన్యం దిగుమతి కావడం లేదని పెట్రోల్ పోసుకునే యత్నం చేసిన రైతన్న..

### - తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతుల ఆందోళన.. - 15 రోజులు నుండి ధాన్యం అన్లోడింగ్ కావడం లేదు..





**కొల్చారం, జూన్ 9: (ప్రజా దర్బార్)** ధాన్యం లోడింగ్ చేసి 15 రోజులు గడుస్తున్న ధాన్యం అన్లోడింగ్ కావడం లేదని పెట్రోల్ డబ్బాలతో తహసిల్దార్ కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకునే యత్నం చేసిన రైతులు. మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం లోడింగ్ చేసి వరిగుంతం గ్రామంలో ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన గోదాంకు తరలించారు. 14 రోజుల తరబడి గోదాం వద్ద ఉన్న లారీని సోమవారం నాడు అన్లోడింగ్ చేయడానికి తీసుకోగా అందులో కొన్ని బస్తాలు తడిసినవి ఉన్నట్లు గమనించిన గోదాం ఇంచార్జ్ ధాన్యం అన్లోడింగ్ చేయకుండా నిలిపివేశారు. దీంతో రైతులు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా మీ ధాన్యాన్ని బైల్డ్ రైస్ మిల్లులో అన్లోడింగ్ చేయిస్తానని రైతులకు చెప్పి ధాన్యంతో ఉన్న లారీని వరిగుంతం గోదాం నుండి కౌడిపల్లి మండలం ముంద్రాయి వద్ద ఉన్న శ్రీనివాసా రైస్ మిల్లుకు తరలించారు. మంగళవారం నాడు ధాన్యం లారీ అక్కడ కూడా కాళీ కావకపోవడంతో రైతులు పెట్రోల్ డబ్బాలతో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ మాకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తహసిల్దార్ శ్రీనివాసచారి రేపు సాయంత్రం వరకు మీ యొక్క వరి ధాన్యం లారీని అన్లోడింగ్ చేయిస్తానని నచ్చచెప్పి రైతులను పంపించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, మ్యాతరి యాదయ్య, ఉషయ్య, వెంకట్ రెడ్డి, యాదయ్య, నవాజ్, తదితర రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### -ఎయిమ్స్‌లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఎంపీకి వినతిపత్రం అందజేసిన టీయూడబ్ల్యుజే



**భువనగిరి,ప్రజాదర్బార్ జూన్ 9:**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మక ఎయిమ్స్ బీబీనగర్‌లో ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరుతూ టీయూడబ్ల్యుజే నాయకులు వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఎయిమ్స్‌లో జర్నలిస్టుల కోసం ప్రత్యేక వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు,వారానికి రెండు రోజులు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా జర్నలిస్టుల చికిత్సల కోసం ప్రత్యేక పీఆర్‌వోను నియమించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు.గత దిశా సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ఇంకా పరిష్కారం కాలేదని తెలిపారు.జర్నలిస్టుల ఆరోగ్య సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యంబ నర్సింహ్మలు,పోతంశెట్టి కరుణాకర్,పాశం నవీన్,చెన్నయ్య,అనీల్,లక్ష్మీనారాయణ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ పాఠశాలలు..

### - విద్య రంగం లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి..
### - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్..





**మెదక్ జిల్లా ప్రతినిధి, జూన్ 9 :( ప్రజా దర్బార్ )**విద్య రంగం లో మెదక్ జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గత సం: పదవ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. విద్యారంగంలో జిల్లా ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు.సమాజంలో వ్యక్తి నీ ఉన్నతమైన స్థాయిలో నిలపాలంటే విద్య ద్వారానే సాధ్యం అయితుందన్నారు . విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఐఐటి లలో స్థానాన్ని పొందడానికి, ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలన్నారు.విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో మంచిస్థాయి లో ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలలప్రధానోపాధ్యాయులకు, 560 ఆపై మార్కులు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని, ఎగ్జిక్యూటివ్ ఫైల్ , డిక్షనరీ మరియు పెన్స్ ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, కరుణాకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు , సహాయ గణాంక అధికారి నవీన్ , ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎమ్మార్పీలు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### - కుల్కచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్



**కుల్కచర్ల,జూన్ 09(ప్రజాదర్బార్)**వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా ,వైరల్ జ్వరాలు,అతిసారం వంటి సీసనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో సేవలు అందించాలని కుల్కచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ గౌడ్ సూచించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించి, ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. గ్రామాలు, కాలనీల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సూచనలు అందించాలని, జ్వరాలు లేదా ఇతర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఎల్. హెచ్‌పీలు డా. మాధురి, అరుణ,హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి






**మిర్యాలగూడ, జూన్ 9 ప్రజా దర్బార్:** –దామరచర్ల మండలం వాడపల్లి శివారులో మంగళవారం అద్దంకి – నార్కట్ పల్లి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన బత్తుల ధనుంజయరావు (44), ఉప్పతల నరసింహారావు (40) లు లోడింగ్ కార్మికులుగా సిమెంట్ ఫ్యాక్టరీలలో పనిచేస్తుంటారు. స్థానిక ఇండియా సిమెంట్ కర్మాగారంలో లోడింగ్ పని లేకపోవడంతో, జాన్ పహాడ్ వద్ద గల డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి లోడింగ్ కోసం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, లారీ యార్డ్ ఇండియన్ పెట్రోల్ బంక్ దాటిన తర్వాత రాంగ్ రూట్లో ఆంధ్రప్రదేశ్ లోని దాచేపల్లి మండలం నారాయణపురంకు చెందిన డెక్క వెంకటేశ్వర్లు (25) తన ద్విచక్ర వాహనంపై పై అతివేగంగా వస్తు ఎదురుగా వస్తున్నవారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ధనుంజయరావు అక్కడికక్కడే మృతి చెందగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు మృతి చెందారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలిస్తుండగా నల్లగొండ సమీపంలో నరసింహారావు లు మృతిచెందినట్లు సమాచారం. మృతులలో ధనుంజయకు భార్య సైదమ్మ, కుమారుడు పూర్ణచందర్, కుమార్తె నాగలక్ష్మి లు ఉన్నారు. నరసింహారావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు అవివాహితుడు కాగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసి గ్రామీణ సీఐ పి.నాగ దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఎరువుల విక్రయాలను పారదర్శకంగా చేపట్టాలి



**మిర్యాలగూడ,జూన్ 9. ప్రజాదర్బార్:–** ఇన్పుట్ డీలర్లు ఎరువుల, విత్తనాల విక్రయాలను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి వల్లోజు వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ స్థాయి ఇన్పుట్ డీలర్ల సమావేశంలో మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు కున్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వ్యాపారం ప్రారంభించవద్దని రెన్యువల్ చేయించుకొనుటకు 30 రోజుల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, లైసెన్సులు దుకాణంలో కనిపించేటట్లు ప్రదర్శించడంతోపాటు దుకాణం పేరు డోర్ నెంబర్ తప్పనిసరిగా పెయింట్ చేయించాలన్నారు. వ్యాపార సంస్థ పేరు ( నేమ్ బోర్డు) రాయించి బయటికి కనపడేలా ఉంచడంతోపాటు నిల్వల, ధరల పట్టికను కొనుగోలుదారులకు కనపడేలా చూడాలన్నారు. అదేవిధంగా ఆ బోర్డులపై ధరలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయాల పారదర్శక నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల వ్యవసాయ అధికారులు ఎం. ఋశేం ద్ర మణి,సరిత, శివరాం, కిషోర్,బాలకృష్ణ, ఏ ఈ ఓ లు రమేష్ నాయక్,నాగయ్య, శ్రీకాంత్,వెంకట్ రెడ్డి, ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు జవహర్ బాబు, శ్రీధర్,రాంరెడ్డి, అశోక్ రెడ్డి, పుల్లెల వాసు తదితరులున్నారు.

# డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్

### -బస్వాపూర్ రిజర్వాయర్ ప్రభావిత తండాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి



**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 9**: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను తుర్కపల్లి మండలం చోక్లా తండా సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ కలిసి వినతిపత్రం అందజేశారు.భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ కారణంగా భూములు,ఇండ్లు కోల్పోతున్న చోక్లా తండా,కోక్య తండా,పిర్య తండా గ్రామాల ప్రజలకు తగిన నష్టపరిహారం,ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులు విడుదల చేసి పునరావాసం కల్పించాలని వినతిపత్రంలో కోరారు.ప్రభుత్వం తరపున "ఇల్లు కోల్పోతే ఇల్లు,భూమి కోల్పోతే భూమి" విధానంతో న్యాయం చేయాలని గిరిజన తండా వాసులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మార్కెట్ విలువల పెంపుపై డాక్యుమెంట్ రైటర్ల నిరసన

### -రిజిస్ట్రేషన్లు తగ్గి ఉపాధి దెబ్బతింటోందని ఆవేదన




**[illegible]** ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ నాయకులు ఆరోపించారు. పెరిగిన మార్కెట్ విలువలను తగ్గించాలని కోరుతూ మంగళవారం భువనగిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ విలువల పెంపుతో రిజిస్ట్రేషన్ ఛార్జీలు,స్టాంప్ డ్యూటీలు పెరిగి మధ్యతరగతి ప్రజలు భూముల కొనుగోలు,అమ్మకాల విషయంలో వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా రియల్ ఎస్టేట్ లావాదేవీలు,రిజిస్ట్రేషన్లు తగ్గి డాక్యుమెంట్ రైటర్ల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు.ప్రభుత్వం పెంచిన మార్కెట్ విలువలను పునఃసమీక్షించి ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో శ్రీనివాస్,ఆబేద్ అలీ,రఫియుద్దీన్, షాకీర్,భాస్కర్,మనోజ్,వసంత, ఆదిల్,హారీష్,కరీముద్దీన్,శ్రీకాంత్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల డిటిఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల పాత బస్టాండ్ టూరిస్టు బస్సుల అసోసియేషన్



**జగిత్యాల ప్రతినిధి జూన్ 09 (ప్రజా దర్బార్)**జగిత్యాల డిటిఓ గా సందాని మహమ్మద్ ఇటీవలే పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జగిత్యాల పాత బస్టాండ్ టూరిస్ట్ బస్సుల అసోసియేషన్ కమిటీ మంగళవారం జగిత్యాల డిటిఓ సందాని మహమ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిటిఓ ను సన్మానించి, అభినందనలు తెలిపారు. డిటిఓ ను కలిసిన వారిలో జగిత్యాల పాత బస్టాండ్ టూరిస్ట్ బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కాలగిరి రఘుపతి రెడ్డి, సభ్యులు దుంపల ప్రభాకర్ రెడ్డి, చుక్క నవీన్, కిషన్, రమేష్, రాజేందర్, అద్దె బస్సు యజమానుల సంఘం జగిత్యాల డిపో అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి చుక్క వేణుగోపాల్, ప్రజాక్రాంతి తెలుగు దినపత్రిక జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కాసం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన

కామారెడ్డి జూన్ 9: (ప్రజాదర్బర్/జిల్లా ప్రతినిధి ): జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సైబర్ నేరాలు, సామాజిక అంశాలు మరియు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గ్రామస్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఫోన్ కాల్స్, ఓటీపీ మోసాల గురించి అవగాహన కల్పిస్తూ, సైబర్ మోసాలకు గురైన వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు లేదా ఇతర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు ఫోన్ ద్వారా ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు అడగరని, అలాంటి సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 లేదా 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి



వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం ఇన్‌ఛార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి నేతృత్వంలోని బృందం మాటలు, పాటల రూపంలో సైబర్ నేరాలు, సామాజిక బాధ్యతలు మరియు రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని ఆకట్టుకునేలా నిర్వహించింది.

# చేప మందు పంపిణీకి విశేష స్పందన.





దండేపల్లి, జూన్ 09 (ప్రజా దర్బార్) : మృగశిర కార్తెను పురస్కరించుకొని దండేపల్లి మండల కేంద్రంలో ఉబ్బస వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత చేప మందు పంపిణీకి విశేష స్పందన లభించింది. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన రంగసాయి భూలక్ష్మి – ప్రేంరాజ్ దంపతులు అందించిన చేప మందు శిభిరాన్ని తెలంగాణ గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మృగశిర కార్తె రోజున చేప మందు తీసుకోవడం వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ముఖ్యంగా ఉబ్బసం నుండి ఎంతో ఉపశమనం లభిస్తుందని ప్రజల్లో బలమైన నమ్మకం ఉందన్నారు. ఇలాంటి పవిత్రమైన రోజున పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రజలందరి ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ రంగసాయి భూలక్ష్మి – ప్రేంరాజ్ దంపతులు ఉచితంగా చేప మందు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉదయం నుంచే మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి వేలాది మంది ఉబ్బస వ్యాధిగ్రస్తులు దండేపల్లికి తరలివచ్చారు. చేప మందు పంపిణీ కమిటీ సభ్యులు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి, శాస్త్రోక్తంగా చేప మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, చేపమందు పంపిణీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**– విద్యార్థులకు నోటుబుక్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమతా రాజు.**

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, జూన్ 09: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పేదల అభ్యున్నతే లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఆదర్శ నాయకుడు జెర్కోని రాజు మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో 5వ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ జెర్కోని మమత రాజు 5వ వార్డులో ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కిట్లు (నోట్ బుక్స్, బ్యాగ్స్, స్టేషనరీ) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. విద్యార్థులు చెడు విన్యాసాలకు వెళ్లకుండా మంచి మార్గం లో వెళ్లాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాట వేయాలని కోరారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల పేర్లు మరియు ఉపాధ్యాయుల పేర్లు నిలబెట్టాలని కౌన్సిలర్ జెర్కోని మమత రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపా



లిటీ మాజీ కౌన్సిలర్ మంద సుధాకర్, కొండ్రు రవి, మహమ్మద్ షబ్బీర్, సోప్పరి కరుణాకర్, కొండ్రు మహేష్, కొండ్రు ప్రభు, కొండ్రు విజయ్ చెతల జంగయ్య కొండ్రు శ్రీకాంత్, మంద సన్నీ, కొండ్రు వికాస్, మల్లేల శివ, ఎదుల రాజు, పెద్దగారి సాయి, కొండ్రు అఖిల్, శివ, చెతల కార్తీక్, నేనవత్ జలెందర్ (చిన్న) చెనమోని శివప్రసాద్, కిషోర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను సందర్శించిన

# ఐఎఎస్ శిక్షణాధికారులు

జన్నారం, జూన్ 9 (ప్రజాదర్బార్): తెలంగాణ దర్శన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 2025 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ శిక్షణాధికారులు ఇ. సాయి శివాని, సచిన్ బసవరాజ్, పి. హరి ప్రసాద్, సురేష్ పామూరి మంగళవారం కవాల్ టైగర్ రిజర్వ్‌లోని జన్నారం అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు టైగర్ రిజర్వ్‌లోని సఫారీ మార్గంలో పర్యటిస్తూ వన్యప్రాణులను వీక్షించారు. అలాగే బర్డ్ వాచింగ్‌లో పాల్గొని ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించారు. జన్నారం, తాళ్లపేట అటవీ రేంజ్‌ల పరిధిలోని మల్యాల వాచ్ టవర్, బైసన్ కుంట, నీలుగాయి సోలార్ కుంటలను సందర్శించారు.

కవాల్ సాంక్చురీ, టైగర్ రిజర్వ్‌లోని వివిధ రకాల వృక్ష, జంతుజాలం, అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణలో ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు, ఎకో టూరిజం కార్యక్రమాలపై అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జన్నారం అటవీ డివిజనల్ అధికారి ఎం. రామ్ మోహన్, డిప్యూటీ రేంజ్ అధికారి రాము శిక్షణాధికారులకు కవాల్



టైగర్ రిజర్వ్ విశిష్టతలు, సంరక్షణ చర్యలు, జీవవైవిధ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది భోజ, శ్రీకాంత్, అజీజ్ పాల్గొన్నారు.

# ఆదివాసుల ఆత్మగౌరవ జ్యోతి బిర్సా ముండాకు ఘన నివాళులు



జైనూర్, సిర్పూర్ యు, ప్రజా దర్బార్ న్యూస్, జూన్ 9: స్వాతంత్ర్య పోరాట యోధుడు, ఆదివాసి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా వర్ధంతిని మంగళవారం సిర్పూర్ (యు) మండల కేంద్రంలో ఆదివాసి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన ఆదివాసి సమాజం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. బిర్సా ముండా ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అత్రం భగవంత్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొడసం ధర్మ రావు, స్థానిక సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్, నాయకులు ఆర్క నాగోరావు, మడవి భోజి రావు, మడవి మనుకు, పర్చకి హన్మంత్ రావ్, మడపచి భీమ్ రావు, మడవి లింగు, మడవి శ్యాం రావు, ఆడ ప్రకాష్, తొడసం ప్రభు, గొడం సిడమరావు, లింగు, బాది రావు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటలో పేకాట రాయుళ్ల అరెస్ట్



జన్నారం, జూన్ 09 (ప్రజాదర్బార్): జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారులోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ మంగళవారం తెలిపారు. పేకాట నిర్వహిస్తున్నారనే వచ్చిన సమాచారం తో సోమవారం రాత్రి పోలీసులు దాడి నిర్వహించినట్లు ఆయన తెలిపారు .

దాడిలో కిష్టాపూర్ గ్రామానికి చెందిన వాసాల రవి, గోనె మురళి, కోల రాజేష్, భూక్య రాజులను అదుపులోకి తీసుకోగా, అదే గ్రామానికి చెందిన సురమల్ల ప్రకాష్, పోతుగంటి వెంకటేష్, చింతల రాజకుమార్‌తో పాటు మన్నెగూడకు చెందిన గంధం విజయరావు పరారైనట్లు ఎస్సై తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.7,040 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న వాళ్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతుందని , ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, రిమాండ్..

**- ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సంపత్ కృష్ణ**

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జూన్ 09: కామారెడ్డి జిల్లాకు సంబంధించిన ప్రొవిషన్ మరియు ఎక్సైజ్ అధికారి హనుమంతరావు ఆదేశాల మేరకే కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ అధికారి సంపత్ కృష్ణ తో పాటు ఇతర సిబ్బంది కలిసి కామారెడ్డి రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కామారెడ్డి రైల్వే స్టేషన్లో నాగవల్లి ఎక్స్ప్రెస్ సంబల్పూర్ నుండి పూణె కి వెళ్లే ఎక్స్ప్రెస్ రైల్లో తనిఖీలు నిర్వహించగా ఇద్దరు అనుమానాస్పద వ్యక్తుల వద్ద నుండి సుమారు 10 కిలోల ఎండు గంజాయి లభించిందని వారు తెలిపారు. ఆ ఇద్దరి వ్యక్తులు మహారాష్ట్రలోని జాల్నా జిల్లాకు చెందిన సునీల్ మరియు ప్రవీణ్ అని తెలిసింది. నిందితులు ఇద్దరికీ తో చేసి రిమాండ్ కు తరలించినట్లు వారు తెలిపారు. నిందితులు ఒరిస్సా లోని రాయగడ్ లో ఎండు



గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్రలోని రాయపూర్ కు రవాణా చేయుచున్నట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. ఈ తనిఖీలలో సిఐ సంపత్ కృష్ణ తోపాటు ఎస్ఐ విక్రమ్ కుమార్,, హెడ్ కానిస్టేబుల్స్ జాన్ బలవంతరావు, ఫరీద్ సిబ్బంది రాజు, పవన్ రెడ్డి, బాబు, శరత్, వందన తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే 12 ఎన్ఎంఎస్ సీట్లు సాధించి

## మరోసారి మెరిసిన కిష్టాపూర్ పాఠశాల

జన్నారం, జూన్ 9: (ప్రజాదర్బార్): జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎస్) 2025-26 పరీక్షల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టాపూర్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు. జిల్లాలో ఎంపికైన 57 మంది విద్యార్థుల్లో ఏకంగా 12 మంది కిష్టాపూర్ పాఠశాలకు చెందినవారే కావడం విశేషం. దీంతో పాఠశాల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని, ఉమ్మడి జిల్లాలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పరీక్షలో ముత్యం ఆహ్వానిత వర్మ జిల్లా ప్రథమ స్థానం సాధించగా, జక్కుల మనీష్, కర్నే శ్రీకృతి, జాడి నవదీప్, కుదురుపాక ఉదయ్ చరణ్, చెట్పెల్లి ఆరాధ్య, నక్క విష్ణు, ఉడుతల ఉదయ్, తేజావత్ ఋషి వర్ధన్, పోతు రుషి, వాసల శ్రీహర్ష, చాట్ల రిషి వర్ధన్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి భారత ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ఏటా రూ.12 వేల ఉపకార వేతనం అందజేయనుంది. అంటే ఒక్కో విద్యార్థికి మొత్తం రూ.48 వేలు లభిస్తుంది. ఇప్పటివరకు ఈ పాఠశాల నుంచి దాదాపు 300 మంది విద్యార్థులు ఎన్ఎంఎస్‌కు ఎంపికై విశేష రికార్డు సృష్టించినట్లు ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు.



ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎన్ఎంఎస్ వరంలాంటిదని, కిష్టాపూర్ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న మాట్లాడుతూ... "పేద విద్యార్థులకు ఉన్నత చదువులే లక్ష్యంగా మా ఉపాధ్యాయ బృందం కష్టపడుతుంది. వరుసగా ఎన్ఎంఎస్‌లో విజయాలు సాధిస్తుండటం మాకు గర్వకారణం. ఎంపికైన పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి , మండల విద్యాధికారి విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మంగ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు .

# వామ్మో... జూన్..!

## తల్లిదండ్రుల ఆశలను సొమ్ము చేసుకుంటున్న ప్రవేట్ పాఠశాలలు

**మిర్యాలగూడలో ధనార్జన ధ్యేయంగా ప్రవేట్ విద్యాసంస్థలు.**

**ఓవైపు బడి... మరోవైపు ఖరీఫ్.**

**పేద మధ్యతరగతుల కుటుంబాలపై భారం.**

**ఫీజుల మోత... నిత్యవసర ధరలు..**

**అన్నదాతలకు సైతం సాగు పెట్టుబడులు.**





మిర్యాలగూడ జూన్ 9 (ప్రజా దర్బార్):-
జూన్ మాసం వచ్చిందంటే పిల్లలను బడికి పంపించే తల్లిదండ్రులకు, వ్యవసాయం చేసే రైతులకు భారీ ఖర్చులు ఉంటాయి. మరో వారం రోజుల్లో వేసవి సెలవులు ముగిసి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. పాఠశాలలో చదివే పిల్లల తల్లిదండ్రులకు ఫీజులు పెనుబారంగా మారుతున్నాయి. పిల్లల ఫీజులు, సాగు ఖర్చులు తలుచుకుంటే విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. సామాన్లు ఈ మాసం గట్టెక్కేందుకు లక్ష రూపాయలు అప్పు చేయాల్సి వస్తుంది. తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించాలని అత్యాశతో ఆయా తల్లిదండ్రులు అప్పుల పాలు కావలసిన పరిస్థితి ఏర్పడుతున్నాయి.

**ధనార్జనే ధ్యేయంగా:** మిర్యాలగూడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల లోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా పుట్టుకొస్తున్నాయి. ఆయా స్కూలు, కాలేజీలు వ్యాపార సంస్థలుగా మార్చేస్తున్నారు. తాము పడ్డ కష్టాలు తమ పిల్లలకు రావద్దని భావించి చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చేరుస్తున్నారు.

పిల్లల తల్లిదండ్రుల ఆశలను సొమ్ము చేసుకుని ప్రైవేట్ యజమాన్యాలు అందిన కాడికి దండుకుంటున్నాయి. ఎల్కేజీ, యూకేజీ చదువులకు ఏడాదికి 25 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని సమాచారం.

1 నుంచి 5వ తరగతి వరకు 40 వేల రూపాయల వరకు ఆపై తరగతులను బట్టి ఫీజులు పెంచుతూ పోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. దీంతోపాటు పాఠశాలలోనే యూనిఫామ్, పుస్తకాలు ,నోట్ బుక్స్, టై, షూ ఇలా అన్ని విక్రయాలు జరుపుతున్నారు. ఇరుకు గదులు, క్రీడా మైదానం లేకపోవడం, విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర సౌకర్యాలు లేనప్పటికీ ఫీజుల వసూళ్లలో మాత్రం వెనకాడడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**లిఅన్నదాతకు సాగు ఖర్చు:** ఈ నెల ప్రారంభంలోనే తొలకరి వానజల్లులు పడ్డాయి. సాగు కోసం ఇతరుల వద్ద అప్పు చేయాల్సిన పరిస్థితి రైతులది. ఎకరా సాగు చేయడానికి పదివేల రూపాయల నుంచి 15వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇంకా వీటికి కవులు అదనంగా భరించాల్సి వస్తుంది. యుద్ధం కారణంగా పెరిగిన డీజిల్ ఖర్చులతోపాటు
ఎరువులు విత్తనాలకు ఖర్చు అవుతుంది. దీనికి తోడు రోజురోజుకు పెరుగుతున్న గ్యాస్ ఖర్చులు పెనుబారం అవుతున్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి డబ్బులు ఖర్చు చేసే పనులే ఉంటాయి.

# నిరుద్యోగ యువతకు బంగారు బాట... ఉచిత శిక్షణతో ఉద్యోగావకాశాలు

**-అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**యువతకు జిల్లా కలెక్టర్ పిలుపు**

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, జూన్ 9: జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులు ఉచిత వృత్తి విద్యా శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. మంగళవారం జైనూర్లో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

హైదరాబాద్లో మూడు నెలలపాటు ఉచిత శిక్షణతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ద్విచక్ర వాహనాల రిపేరింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, ఏసి రిపేరింగ్ తదితర 8 కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. బాలికలకు ప్రత్యేకంగా ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ కోర్సు నిర్వహించనున్నారు. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు శిక్షణ కొనసాగుతుందని, శిక్షణ అనంతరం 100 శాతం ఉద్యోగ లేదా స్వయం ఉపాధి అవకాశా లు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి , ఆడ, ఎమ్మార్వో బిర్షు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.







# పోలీస్ శాఖపై నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలి





## - ఎస్పీ శరత్ చంద్ర

దేవరకొండ జూన్ 09 (ప్రజాదర్బార్) : ప్రజలకు పోలీస్ శాఖ పై మరింత నమ్మకం పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు.నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ దేవరకొండ సీఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైల్స్, పెండింగ్ కేసుల రికార్డులు, ఇతర దర్యాప్తు సంబంధిత ఫైల్స్‌ను సవివరంగా పరిశీలించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే హత్యలు, దోపిడీలు, మహిళలు, చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని, ప్రతి కేసులో పటిష్టమైన ఆధారాలు సేకరించి నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, కోర్టు డిస్పోజల్ కేసుల ఫాలోఅప్, వారెంట్ల అమలు తదితర అంశాలపై కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ప్రజలకు పోలీసు శాఖపై మరింత నమ్మకం పెరిగేలా ప్రతి అధికారిబాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించ బోమని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస రావు, సీఐ వెంకట్ రెడ్డి,ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది ఉన్నారు.

# ఎత్తిపోతల పథకాల భూ సేకరణ ప్రక్రియను పూర్తిచేయాలి

- నెట్టెంపాడు భూ సేకరణ 45 రోజుల్లోగా పూర్తవ్వాలి.
- సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్, కలెక్టర్ ఆదేశాలు.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9( ప్రజా దర్బార్): జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ ప్యాకేజీల పరిధిలో సేకరించాల్సిన 534 ఎకరాలలో ఎలాంటి ఇబ్బందులు లేని భూ సేకరణ ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల మేరకు 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్(రిహాబిలిటేషన్ మరియు రీ సెటిల్మెంట్) కమిషనర్ శివకుమార్ నాయుడు అన్నారు. జిల్లాలోని నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు అవసరమైన భూ సేకరణ పై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కమిషనర్ తో పాటు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టులపై సమీక్ష చేసేందుకు ఇటీవల పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి గద్వాల జిల్లా పెండింగ్ ప్రాజెక్టులపై మాట్లాడారన్నారు. ఆయా ప్రాజెక్టుల పరిధిలో భూ సేకరణ ఆలస్యం కావడంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారని, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి ముందుకెళ్లాల్సిందిగా ఆదేశించారన్నారు. గట్టు ఎత్తిపోతల పథకంకు సంబంధించి 462 ఎకరాలను, ఆర్డీఎస్ పరిధిలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా ఫేజ్2 కింద నిర్మిస్తున్న మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు 567 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభమై చాలా ఏళ్లు కావడంతో భూసేకరణ విషయంలో దీనికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ముందుకెళ్లాలన్నారు. నెట్టెంపాడు పరిధిలో మొత్తం 534 ఎకరాల్లో కోర్టు కేసులు, ఇతర సమస్యలు లేని సుమారు 220 ఎకరాలకు ఈనెల 15వ తేదీలోగా ప్రిలిమినరీ డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. ఆయా ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ పూర్తయితేనే ఎత్తిపోతల పథకాల పనులను సకాలంలో పూర్తిచేసి సంబంధిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు వీలుంటుందన్నారు. జిల్లాలోని వివిధ రిజర్వాయర్లలో ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు పునరావాస కేంద్రాలలో ఆవాసం కల్పించినందున అక్కడ వారికి కల్పిస్తున్న కనీస మౌలిక వసతులలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా పథకాలకు సంబంధించి వివిధ మండలాల పరిధిలో సంబంధిత గ్రామాల్లో సేకరించాల్సిన భూ సేకరణ పై అధికారులతో క్షుణ్ణంగా మాట్లాడారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూ సేకరణ విషయంలో ఎవరైనా రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే ప్రభుత్వ అవసరాలు, ప్రాజెక్టుల ఆవశ్యకతను గురించి వారికి వివరించి ఒప్పించాలన్నారు. రెవిన్యూ, సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులు ప్రత్యేక టీములుగా ఏర్పడి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఇరిగేషన్ శాఖ సిఈ రహీముద్దీన్, సర్వే ఏడి నూకరాజు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ మండలాల తహసిల్దార్లు, నీటి పారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జర్నలిస్టుల సమక్షంలో ఘనంగా పార్వతి రాజేష్ కుమార్ జన్మదిన వేడుకలు



మంచిర్యాల, జూన్9(ప్రజాదర్బార్): సి4, మన సమాజం పేపర్ చైర్మన్ పార్వతి రాజేష్ కుమార్ జన్మదిన వేడుకలు మంచిర్యాల జిల్లా జర్నలిస్టుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ వేడుకలకు హాజరయ్యారు. పార్వతి రాజేష్ కుమార్‌కు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ... సి4, మన సమాజం పేపర్ ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పార్వతి రాజేష్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. నిష్పక్షపాత జర్నలిజానికి ఆయన నిలువెత్తు నిదర్శనమని ప్రశంసించారు. అనంతరం పార్వతి రాజేష్ కుమార్ మాట్లాడుతూ... "జర్నలిస్టు మిత్రుల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ప్రజా సమస్యలపై పోరాడడమే మన సమాజం పేపర్ లక్ష్యం. జర్నలిజం విలువలు కాపాడుతూ, ప్రజలకు నిజమైన సమాచారం అందించే దిశగా మన ప్రయాణం కొనసాగుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికల ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, సి4, మన సమాజం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంద్రకల్లో నూతనంగా ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి



## బిఎస్పి బిఎస్ఎఫ్ డిమాండ్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా దర్బార్ )నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలో ఇంద్రకల్ ప్రభుత్వ పాఠశాలను బి ఎస్ పి బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మద్దెల బండసాయిబాబు,బహుజన సమాజ్ పార్టీ తాడూరు మండల అధ్యక్షులు జన్ను ఆంజనేయులు మాట్లాడుతూ.ఈ ప్రభుత్వ పాఠశాలలో సుమారుగా 80-90 మంది విద్యార్థులు చదువుకుంటారు. ఈ పాఠశాలలో ఏలాంటి మౌలిక వసతులు లేక. గత ప్రభుత్వంలో కొన్ని పిల్లర్లు నిర్మించి బిల్లులు రాలేదని మధ్యలోనే ఆపేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.అదేవిధంగా నూతనంగా ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు దాటినా కూడా ఈ పాఠశాలను పట్టించుకోవడం లేదన్నారు.
వర్షాకాలం వస్తే. పాఠశాల ముందు నీళ్లతో నిండి ఉంటుందని అన్నారు. మరియు తరగతి గదిలో పై పెచ్చులూడి కింద పడడం వల్ల విద్యార్థులు ఎప్పుడు ఏమైతుందో అని పాఠశాలకు హాజరు కావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని అన్నారు.
పాఠశాలకు ప్రహరీ గోడ లేక పోవడం వలన, గేటు లేకపోవడం వలన విష పురుగులు వస్తున్నాయి అని అన్నారు. అదేవిధంగా కిటికీలు, తలుపులు కూడా సరిగా లేవని అన్నారు. ఇంద్రకల్ గ్రామంలో ఈ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులంతా. పేద కూలీల పిల్లలు, రైతు కూలీల పిల్లలు, మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన, రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఉన్నటువంటి పేదల పిల్లలు, మరియు ప్రైవేటు పాఠశాలలో వేలకు, వేల ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్న కూలీల పిల్లలు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కాబట్టి ఇంద్రకల్ ప్రభుత్వ పాఠశాలను దృష్టిలో పెట్టుకొని వెంటనేసంబంధిత విద్య అధికారులు, మరియు జిల్లా కలెక్టర్ , స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్య దృష్టిలో పెట్టుకొని స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కోఆప్షన్ సభ్యునిగా రంగరాజు యాదవ్ నామినేషన్



రామకృష్ణాపూర్,జూన్ 09 (ప్రజాదర్బార్) : క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలతోపాటు,నూతనపాలకవర్గం ఏర్పడటం జరిగింది.కో ఆప్షన్ పదవికి గాను బిఆర్ఎస్ పార్టీ కోఆప్షన్ మెంబర్ గా బీసీ కులానికి చెందిన రంగ రాజు యాదవ్ మంగళవారం నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ కు అందించారు.
ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి రాజా రమేష్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు శశి కుమార్, కృపానందం, రంగ లక్ష్మి రాజు, భూమన్న గౌడ్, జక్కన బోయిన మంజుల కుమార్, బబ్బెర స్వర్ణలతఉపేందర్, నాయకులు కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం తహసీల్దారుగా ఆంథోనీ బాధ్యతల స్వీకరణ



జిన్నారం,జూన్ 9 (ప్రజాదర్బార్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల నూతన తహసీల్దారుగా ఆంథోనీ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి బదిలీపై జిన్నారంకు వచ్చిన ఆయనకు రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆంథోనీకి అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా రెవెన్యూ సేవలు అందించే దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.
ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.కాగా, జిన్నారం తహసీల్దారుగా పనిచేసిన దేవదాసు పదోన్నతి పొంది నిర్మల్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్డీవో) బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆంథోనీ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని నూతన తహసీల్దార్‌కు అభినందనలు తెలిపారు.

# క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన సామాజిక పర్యావరణ వేత్త కోలా రవీందర్ ముదిరాజ్



ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, జూన్, 9,ఈతను పాఠ్యాంశంలో చేరుస్తామని ప్రకటన చేసిన ,మంత్రివాకిటి శ్రీహరిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కర్రతో చేసిన చేప బొమ్మను బహుకరించి వారిని శాలువతో సన్మానించిన సామాజికవేత్త పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పోరాటం పాఠ్యాంశంలో చేర్చాలని 25 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాలకు విన్నవించాను , మీరు సానుకూలంగా స్పందిస్తూ ఇది తప్పనిసరిగా క్యాబినెట్ మీటింగ్ లో పెట్టి ముఖ్యమంత్రితో చర్చించి పాఠ్యఅంశంలో చేర్చే విధంగా చేస్తానని,వెంటనే సంబంధిత అధికారులకు క్రీడా శాఖ వారికి, విద్యాశాఖ వారికి,ఫోనులో మాట్లాడి ఈఒక సబ్జెక్టునుజరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో చర్చించాలని సంబంధిత అధికారులకు తెలిపారు ఈతను పాఠ్య అంశంలో చేర్చడానికి హామీ ఇస్తున్నాను అన్నారు మా నియోజక వర్గంలోని నలుగురు పిల్లలు ఈత,రాక,చనిపోవడం జరిగింది, అని తెలిపారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రవీందర్ ముదిరాజ్ చేస్తున్నటువంటి ఈయొక్క పోరాటాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను తమరు, సేకరిస్తున్నటువంటి ఈ యొక్క డాటాను నేను, చూసి అభినందిస్తున్నాను అని ఆయనను శాలువాతో సన్మానించా రు,నీవద్ద ఇంకేదైనా సమాచారం, ఉంటే నాకు సమాచారం ఇవ్వాలని తెలిపారుఈ కార్యక్రమంలో బాచుపల్లి మాజీ కార్పొరేటర్,సర్పంచ్ ఆగం పాండు, రాబోలు,జితేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,

# తడి పొడి చెత్తలతో సేంద్రియ ఎరువుల తయారీ..!

- తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ వాహనానికి అందివ్వాలి.
- పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.
- దండి లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్



హుస్నాబాద్, జూన్ 9 (ప్రజాదర్బార్): హుస్నాబాద్ పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తడి చెత్త పొడి చెత్తలతో సేంద్రీయ ఎరువులు తయారు అవుతుందని అందుకు పట్టణ ప్రజలు సహకరించి తడి పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందివ్వాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి అన్నారు మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోపరిశుభ్రతపై ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సంఘం వాహనాలకు అందించాలని ప్రజలను కోరారు. తడి చెత్తను వేరు చేయడం ద్వారా నాణ్యమైన సేంద్రియ ఎరువును తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ కేంద్రాలకు పంపించడం ద్వారా తిరిగి వినియోగంలోకి తీసుకు రావచ్చని తెలిపారు. చెత్తను కలిపి ఇవ్వడం వల్ల రీసైక్లింగ్ ప్రక్రియకు ఆటంకం ఏర్పడటంతో పాటు కంపోస్ట్ తయారీ కూడా కష్టతరమవుతుందని, దీనివల్ల వ్యర్థాల నిర్వహణ వ్యయం పెరిగి పర్యావరణ కాలుష్యం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.పట్టణ ప్రజలందరూ స్వచ్ఛతను తమ బాధ్యతగా భావించి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి ఇవ్వాలని, పురపాలక సంఘం చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమా లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం అధికారులు,ప్రజాప్రతి నిధులు డంపు యార్డులో జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ విధానాన్ని పరిశీలించి, పారిశుధ్య సిబ్బందికి తగిన సూచనలు అందజేశారు. పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ మరియు సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణకు పురపాలక సంఘం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## పాలశీతలీకరణ కేంద్రం వద్ద పాడి రైతుల ఆందోళన

కోదాడ,జూన్09(ప్రజాదర్బార్): పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని పాడి రైతులు డిమాండ్ చేశారు. పాల బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కోదాడ పట్టణములోని మదర్ డైరీ పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో వివిధ గ్రామాలకు చిలుకూరు గ్రామ పాడి రైతులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల సంఘం కార్మిక నాయకుడు జీవన్ నాయక్,చిలుకూరు పాల ఉత్పత్తిదారుల సంఘం నాయకులు పెంటయ్య లు మాట్లాడుతూ సంవత్సర కాలం నుంచి పాడి రైతులకు పాల బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 17 లక్షల రూపాయల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులు కోదాడ - మిర్యాలగూడ రహదారిపై ధర్నా నిర్వహించారు.మదర్ డైరీ సీఈఓ లింగారెడ్డి పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులను 20 రోజులలో యాజమాన్యంతో మాట్లాడి చెల్లింపులు చేస్తానని హామీ ఇవ్వడంతో పాడి రైతులతో ధర్నాను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్, నారాయణపురం, చిలుకూరు పాడి రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మున్సిపల్ ఆస్తులు అమ్మిన వారిపై సమగ్ర విచారణ జరిపించాలి....

**– కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్. కలెక్టర్ ఎస్పీలకు ఫిర్యాదు**

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జూన్ 09: కామారెడ్డి మున్సిపాలిటీలో రూ.90 లక్షలకు పైగా ప్రభుత్వ ఆస్తుల అక్రమ విక్రయం..? సమగ్ర విచారణ జరిపి బాధ్యులను అరెస్ట్ చేయాలి: కౌన్సిలర్ కళ్లెం సావిత్రి సత్యం తోపాటు 19 మంది కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు,,జిల్లా కలెక్టర్ కామారెడ్డి, జిల్లా ఎస్పీ, ఆర్డీవో ఇంచార్జ్(అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్), మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్పర్సన్ లకు ఫిర్యాదు కామారెడ్డి మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ ఆస్తులు, స్క్రాప్ సామగ్రి, కాపర్ వస్తువులు, పాత మోటార్లు మరియు ఇతర విలువైన సామగ్రిని అక్రమంగా తరలించి విక్రయించడం ద్వారా రూ.90 లక్షలకు పైగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందని 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కళ్లెం సావిత్రి సత్యం తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీ లకులకు సమర్పించిన ఫిర్యాదులో వారు డిమాండ్ చేశారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వాటర్ ఫిల్టర్ బెడ్ గోదాం, బుర్ర మత్తడి, పెద్ద చెరువు ప్రాంతం, వాటర్ బెడ్ ట్యాంక్ సమీప ప్రాంతాలు మరియు జాతీయ రహదారి పక్కన నిల్వ ఉంచిన స్క్రాప్ సామగ్రి, కాపర్ వస్తువులు, పాత మోటార్లు తదితర విలువైన ప్రభుత్వ ఆస్తులను 2024 డిసెంబర్ 10వ తేదీ రాత్రి కొందరు వ్యక్తులు కూలీల సహాయంతో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా తరలించినట్లు స్థానికంగా సమాచారంెలుగులోకి వచ్చిందని ఆమె తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే 2024 డిసెంబర్ 15న మున్సిపల్ కౌన్సిలర్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, డిసెంబర్ 16న మున్సిపల్ కమిషనర్‌కు, డిసెంబర్ 21న జిల్లా కలెక్టర్‌కు కూడా



లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియజేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పత్రికల్లో ప్రచురితమైన కథనాలు, స్థానికంగా సేకరించిన సమాచారం మరియు అందుబాటులో ఉన్న ఆధారాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నిల్వ ఉంచిన స్క్రాప్ మరియు ఇతర విలువైన సామగ్రిని కూడా అక్రమంగా విక్రయించినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఇదే కాకుండా మున్సిపల్ వార్డులలో నుండి తరలించబడిన సామగ్రి విలువ సుమారు రూ.35 లక్షలు కాగా, దీనిపై కూడా కొత్త కేసు నమోదు చేయాలని దీనితోపాటు గతంలో వాటర్ ఫిల్టర్ బెడ్ గోదాంలో నుండి తరలించబడిన సామగ్రి విలువ సుమారు రూ.60 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. మొత్తం ప్రభుత్వ ఆస్తులకు రూ.90 లక్షలకు పైగా నష్టం సంభవించినట్లు ప్రాథమిక సమాచారం సూచిస్తోందన్నారు. ఈ వ్యవహారంలో అప్పటి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, ఆమె భర్త గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాత్రపై పత్రికల్లో పలు కథనాలు వెలువడ్డాయని పేర్కొన్నారు. అదేవిధంగా వాటర్ ఫిల్టర్ బెడ్ వద్ద విధులు నిర్వహించిన వాటర్ వర్క్స్ ఉద్యోగి శ్యామ్ ఇచ్చిన వాంగ్మూలంలో కూడా సంబంధిత వ్యక్తుల సమక్షంలోనే సామగ్రి తరలింపు జరిగినట్లు వెల్లడించారని తెలిపారు. ప్రజల పన్నుల రూపంలో సమకూరిన నిధులతో కొనుగోలు చేసిన ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా విక్రయించడం అత్యంత తీవ్రమైన అవినీతి చర్యగా పరిగణించి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కౌన్సిలర్ల ప్రధాన డిమాండ్లు:జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి. మున్సిపాలిటీకి చెందిన స్క్రాప్, కాపర్, మోటార్లు మరియు ఇతర సామగ్రిపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించాలి. గతంలో సమర్పించిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను బహిర్గతం చేయాలి.అక్రమంగా తరలించబడిన ప్రభుత్వ ఆస్తులను గుర్తించి రికవరీ చేయాలి. బాధ్యులుగా తేలిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం, అక్రమ విక్రయం మరియు నిధుల నష్టానికి కారణమైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ ఫిర్యాదుతో పాటు సంబంధిత వీడియోలు, పత్రికా కథనాలు, గతంలో సమర్పించిన ఫిర్యాదుల ప్రతులను కూడా జిల్లా అధికారులకు అందజేసినట్లు తెలిపారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి పారదర్శక విచారణ చేపట్టాలని, లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కౌన్సిలర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐరేనీ సందీప్ కౌన్సిలర్లు అంజద్, లడ్డు, కాళ్ల రాజమణి, వనిత రామ్మోహన్, ఫాతిమా, గ్యార అఖిల, నీ ట్టు గంగాధర్. గోనె సునీత, తహసీన్ ఉన్నిసా,వాజిద్, ఆఫ్రిన్ సుల్తానా, ఆస్మా హబీబ్ ఖానం, సుల్తానా బేగం,కొత్తపల్లి లలిత, మహమ్మద్ ఇసాక్ షేరు, అన్వర్ అహ్మద్, గోన శ్రీనివాస్,ముబాషిర్, కాళ్ళ గణేష్, మాజీద్, కళ్లెంసత్యం, రామ్మో హన్, గ్యార సాయిలు, అస్రార్,జావిద్, మోతిలాల్ నాయక్, సునీత, పహిన్ సుల్తానా,17 మంది వార్డు కౌన్సిలర్లు, ముగ్గురు కో–ఆప్షన్ సభ్యులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి ప్రజా దర్బార్ జూన్ 9: ఎల్లారెడ్డి మండలంలోని కొక్కొండ గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా పంచాయతి కార్యదర్శి సవిత సేవలు అందించి గ్రామపంచాయతీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఎక్కడ పని చేసిన అంకితభావంతో పనిచేసే మరింత మంచి పేరు తెచ్చుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. అదే సందర్భంలో బదిలీపై వచ్చినటువంటి నూతన పంచాయతీ కార్యదర్శి జ్యోతి ని పాలకవర్గం, గ్రామస్తులు శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో గాంధారి కానిస్టేబుల్ మృతి



గాంధారి,జూన్ 9 (ప్రజాదర్బర్ ప్రతినిధి ): గాంధారి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న రఘు (బాన్సువాడ వాసి) మంగళవారం గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. రఘుమృతి పట్ల పోలీస్ అధికారులు, తోటి సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాన్సువాడలోని ఆయన స్వగృహంలో విషాద ఛాయలు అలముకున్నాయి.ఆయన కుటుంబానికి పోలీసులు సంతాపం ప్రకటించారు.

# ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర కీలకం...

**– సర్ రాష్ట్ర కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి**
**– బీజేపీ ప్రభుత్వంలో సర్ ప్రక్రియ ప్రజాస్వామ్యం బలపడేట్లు జరగడం లేదు... ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
**– విజయవంతంగా నియోజకవర్గం బి ఎల్ ఏ ల శిక్షణ శిబిరం.**

తాండూర్ జూన్ 9( ప్రజాధర్బార్) ఓటు హక్కు పరిరక్షణలో బిఎల్ఎల పాత్ర కీలకమని సర్ రాష్ట్ర కన్వీనర్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ) ల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు.ముఖ్య అతిథిగా సర్ రాష్ట్ర కన్వీనర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్ గారు, టి పి సి సి నియమించిన ప్రత్యేక ట్రైనర్ వెంకట రమణ , సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు , మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి సర్ విధివిధానాలు, ఓటరు జాబితా, సవరణ ప్రక్రియ, బిఎల్ ఏ ల బాధ్యతలు మరియు చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్ రాష్ట్ర కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ మరియు మిత్రపక్షాల ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తాండూర్ లో మళ్ళీ కాంగ్రెస్ జెండా ఎగరాలంటే బి ఎల్ ఏ లు ఇంటింటికి తిరిగి అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. నిజమైన ఓటర్లను కాపాడుకోవాలని రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు హక్కు అని బిఎల్ఏలు శిక్షణ శిబిరంలో పూర్తి అవగాహన కల్పించుకోవాలని అన్నారు. 18 సంవత్సరాల నుండి ఉన్న ప్రతి ఒక్కరుకు ఓటు హక్కు నమోదు చేసుకోనేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ బిజెపి తొత్తు గా మారిందని కాంగ్రెస్ ఓటు బ్యాంకు ను తొలగించే కుట్ర పన్నుతున్నారని అడ్డుకట్ట వేసేందుకు బి ఎన్ ఏ లు కృషి చేయాలని అన్నారు. కొత్తగా పెళ్లయిన కోడళ్లను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. బి ఎల్ ఏ లు ఇంటింటికి తిరిగి ఓటర్ నమోదు పరీక్షించాలని డబుల్ ఓట్లు మరియు చనిపోయిన వారు ఓట్లు తొలగించేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. డబుల్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం,రేషన్ కార్డులు తదితర పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా పోకుండా బిఎల్ఏలు కృషి చేయాలని సూచించారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని సార్ ప్రక్రియ ప్రజాస్వామ్యంకు ముప్పుఅని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడ సర్ ప్రక్రియ జరిగింది, కానీ ఈ సారి జరిగినట్టుగా ఎప్పుడు జరగలేదని బీజేపీ ప్రభుత్వం చెబుతున్నట్లు సర్ ప్రక్రియ అనేది ప్రజాస్వామ్యం బలపడేట్లు జరగడం లేదని ఈ సారి జరిగే సర్ ప్రక్రియ బీజేపీ ప్రభుత్వం కనుసైగలో ప్రజాస్వామ్యంకు ముప్పు తేచ్చే విధంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. సర్ ప్రక్రియలో ముఖ్యంగా నకిలీ ఓట్లు, డబుల్ ఓట్లు తొలగించడం జరగాలి, కానీ ఇప్పటికే ప్రక్రియ జరిగిన బీహార్, పశ్చిమ బెంగాల్ తో పాటు పలు రాష్ట్రలను మనం గమనిస్తే అక్కడ నకిలీ ఓట్లు, డబుల్ ఓట్లు తొలగించడం ప్రక్కన పెడితే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించడం పనిగా పెట్టుకున్నారని అన్నారు.రాజ్యాంగ బద్దంగా కేంద్రం ఎన్నికల సంఘం పరివేక్షణలో జరిగే సర్ ప్రక్రియ బీజేపీ ప్రభుత్వం




కనుసైగలో జరుగుతుంది కావున,మీరు మేము దానికి అడ్డు కట్టవేయడానికీ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నెల జూన్ 25 నుండి జూలై 24 వరకు బిఎల్వో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు స్వీకరిస్తారని ఈ నెల రోజుల వ్యవది అనేది మనకి చాల ముఖ్యమైనది. ఈ సమయంలో మన పార్టీ తరుపున నియమించిన దీూా బీ ఎల్ ఏ లు వారితో కలిసి పని చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. మీ పై పూర్తి నమ్మకం ఉంచి పార్టీ మీకు అవకాశం కల్పించింది, కావున ఓటరు జాబితా పరిశీలన డూప్లికేట్ ఓట్ల గుర్తింపు, అర్హులైన ఓటర్ల నమోదు, చిరునామా మార్పు అనేది పూర్తిగా పార్టీ పరంగా మీరు భాద్యత తీసుకోవాలని అన్నారు. శిక్షణ శిబిరంలో నేర్చుకున్న ప్రతి అంశం మీరు ఓటర్లకు తేలియపర్చాలని గ్రామంలో చర్చ జరగాలని సర్ ప్రక్రియకు అవసరమైన డాక్యుమెంట్స్, పత్రాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 269 బూత్‌ల బి ఎల్‌ఏలు, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మున్సిపల్ మరియు మార్కెట్ కమిటీ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి పరిజ్ఞానాన్ని అందిస్తాయి – బీవీఆర్ ఐ టి లో సదస్సు



నర్సాపూర్ జూన్ 9 ( ప్రజా దర్బార్ ): ప్రపంచ ప్రఖ్యాత యాంటెన్నా మరియు వైర్లెస్ కమ్యూనికేషన్ అంతర్జాతీయ స్థాయి పరిజ్ఞానాన్ని అందిస్తాయని బి.వి.ఆర్.ఐ.టి ప్రిన్సిపల్ డా.సంజయ్ దూబే వెల్లడించారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి ఆర్ ఐ టి లో అంతర్జాతీయ స్థాయి 5వ ఐఈఈఈ వైర్లెస్, యాంటెన్నాస్ ఢ మైక్రోవేవ్ సింపోజియం (వామ్స్ 2026) సదస్సు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌లో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ సి.జె.రెడ్డి, అధ్యక్షులు, ఐఈఈఈ యాంటెన్నా మరియు ప్రసరణ సంఘం , అమెరికా ప్రొఫెసర్ క్రిస్టోఫ్ ఫ్యూమాక్స్, మాజీ అధ్యక్షులు, ఐఈఈఈ యాంటెన్నా, ప్రసరణ సంఘం, ఆస్ట్రేలియా తదితరులు హాజరయ్యారు. అనంతరం సంస్థ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు మరియు యువ ఇంజినీర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి, అంతర్జాతీయ నిపుణులతో మమేకమయ్యే అరుదైన అవకాశాన్ని కల్పిస్తోంది అని పేర్కొన్నారు. ప్రధాన సదస్సు వామ్స్ 2026 జూన్ 10 నుండి 13 వరకు నిర్వహిం చబడుతుందని, ఈ సదస్సుకు దేశ విదేశాల నుండి పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు మరియు విద్యార్థుల హాజరుకా నున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, డీన్లు, ఎలక్ట్రానిక్స్ ఢ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల మేనేజర్ బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల మట్టి దందా...!

**– బొల్లికుంట చెరువులో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇష్ట రాజ్యాంగ తవ్వకాలు...**
**– రెండు జెసిబి లు 20 ట్రాక్టర్లతో యదేచ్ఛంగా రవాణా**
**– చోద్యం చూస్తున్న ఇరిగేషన్ రెవెన్యూ పోలీస్ శాఖ**
**– అడుగుతే ఎమ్మెల్యే తవ్వుకొమ్మన్నారంటూ ప్రచారం**

ఖిలవరంగల్ ప్రజాదర్బార్ జూన్9: అధికారం అండ చూసుకొని అడ్డదారుల్లో అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారు కొందరు అధికార పక్షానికి చెందిన చోటామోటా నాయకులు. ఇందిరమ్మ ఇండ్లకు మట్టి (గ్రావెల్) కావాలని అందుకు చెరువులే అనువైన స్థలాలుగా పేర్కొంటూ ఎమ్మెల్యే పేరు చెప్పి చెరువుల్లో అడ్డదిడ్డంగా తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఇందిరమ్మ కమిటీ ఇండ్లు లేని వారిని గుర్తించి అధికారులకు జాబితా పంపే వరకే పరిమితం కావాలి కానీ అదే కమిటీ ఇందిరమ్మ ఇండ్లకు మట్టి కావాలి అంటూ తహసిల్దారుకు వినతి పత్రం సమర్పించి ఎటువంటి అనుమతులు లేకున్నా అధికార

అండ చూసుకొని అంగ బలంతో రెచ్చిపోతూ ట్రాక్టర్ కు వెయ్యి రూపాయల చొప్పున అమ్ముకుంటూ కాసులు వెనకేసుకుంటున్నారు. పరకాల నియోజకవర్గంలోని 17వ డివిజన్లో ఇష్ట రాజ్యాంగ చెరువులను తవ్వేస్తున్న ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదేంటని ఇరిగేషన్ అధికారులను అడిగితే ఎమ్మెల్యే చెప్పారని అందుకే వారు తవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే చెప్పాక మేమేం చేయలేం అని చేతులు దులుపుకోవడం వారికే చెల్లుతుంది.

### బొల్లి కుంట చెరువుకు చెర..

ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట చెరువులో గత రెండు రోజులుగా రెండు జెసిబి లతో 20 ట్రాక్టర్లతో చెరువును తోడేస్తున్న పట్టించుకునే




నాథుడే లేడు. ఇందిరమ్మ కమిటీ పేరుతో నామమాత్రంగా తహసిల్దారుకు దరఖాస్తు చేసుకొని తహసిల్దార్ ఇరిగేషన్ అధికారుల నిబంధనల మేరకే వారి అనుమతితో మట్టి తవ్వుకోవాలని రాసిన దానిని చూపెడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మట్టిని బయటికి అమ్మేసుకుంటున్నారు.

బొల్లికుంట ఊరులో పోలీసులు ఇరిగేషన్ అధికారులు కళ్ళ ముందు నుండే ఎటువంటి అనుమతి పత్రాలు లేకున్నా యథేచ్ఛగా ట్రాక్టర్లలో మట్టినీ రవాణా చేస్తున్న పట్టించుకోకపోవడం పై గ్రామస్తులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బొల్లి కుంట ఊరిలో ఎన్ని ఇందిరమ్మ ఇల్లులు మంజూరు అయ్యాయో ఆ ఇండ్లకు ఎన్ని వందల ట్రాక్టర్ల మట్టి అవసరం పడతాయో అధికారులకే తెలియాలి.లోతుగా గుంతలు తవ్వి వదిలేస్తే వర్షపు నీరు చెరువులో నిల్వ ఉండే పరస్థితి ఉండదు.పొలాలకు తూముల ద్వారా నీరు వెళ్లక పంటలు ఎండిపోయే పరిస్థితి తయారవుతుంది.

ఇష్టం వచ్చినట్లు తవ్వి వదిలేసిన గుంతల్లో నీరు ఉండడం వల్ల పశువులు మనుషులు ప్రమాదాల బారిన పడి చనిపోయే ప్రమాదం ఉంటుందనే విషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు పట్టించుకోకపోవడం అధికార పక్షానికి చెందిన నాయకులకు కొమ్ము కాయడం పై గ్రామస్తులు మండిపడుతున్నారు...





తేదీ:06/06/2026.

శ్రీయుత గౌరవనీయులైన MRO ఖిలా వరంగల్ గారికి నమస్కరించి రాయునది .....

ఆర్యా....!

విషయం : ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మొర్రం కొట్టుట గురించి

పై విషయం సందర్భానుసారంగా తమరి తో తెలియచేయనాది మది బొల్లికుంట గ్రామం, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు. సుమారు 50ఇండ్ల నిర్మలనాల పురోగతి కొరకు బరంతులు నింపడానికి మొర్రం( Gravel ) నింపల్సి ఉంటుంది. కవున బొల్లికుంట గ్రామం లోని అప్పాలోనికుంట, ఎర్రగుంట్ల చెరువులో నుండీ మొరం తీసుకోడానికి తమరి నుండి అనుమతులు మంజరి ఇపించగలరు అని మనవి చేయుచునం.

DE Irrigation
pl. verify the contents of the committee members and take necessary action as per rules
6/6/2026
Tahsildar
Khila Warangal,
Warangal Dist

ఇట్లు

తమరి విశ్వసానియా

ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొల్లికుంట

1. పసునూరి శ్రవణ్ కుమార్( P.Shravan kumar 9493768814

2.అకారపు రామ( A.రామ )

## విద్యుత్ జంక్షన్ కు బోరుమోటర్‌ను అందజేసిన ఏఈ



చౌదరిగూడ జూన్ 9 (ప్రజాదర్బార్):33/11 కేవి సబ్ స్టేషన్ లో బోరు మోటార్ లేకపోవడంతో ఇబ్బందులు ఉన్నందున పలువురు సర్పంచులు కలిసి విద్యుత్ ఏఈ నరసింహులు అడిగిన వెంటనే జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలో వీరన్న పేట గ్రామంలో బోరు మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ కొత్త మోటర్ ను జంక్షన్ లో ఏఈ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ నరసింహులు మాట్లాడుతూ జంక్షన్ లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య ఉండడంతో జంక్షన్ పరిధిలోకి వచ్చే వివిధ గ్రామాల సర్పంచ్ ల దృష్టికి తీసుకు వెళ్లిన వెంబడే స్పందించి కొత్త మోటర్ ను అందజేశారు. జంక్షన్ ఎర్త్ లకు నీరు పోయడానికి ఇబ్బందిగా ఉండడంతో వారినుంచి ఉచితంగా మోటర్ ను పొందినట్లు తెలిపారు. బోరు మోటర్ ఉచితంగా అందించడానికి సహకరించిన సర్పంచ్లు ధర్మ్యా తండా చందు నాయక్, వాచ్చ తండా రవి నాయక్, ముష్టిపల్లి జంగయ్య, చెగిరెడ్డి ఘనపూర్ పావని శివమౌళి, చింతకుంట తండా దేవి రామ్ చరణ్, పెద్ద ఎల్కిచర్ల సోనీ శేఖర్, వీరన్న పేట సుమలత వెంకట్ రాములు, గాలి గూడెం స్వప్న సత్యం లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జె (ఐజేయు) డివిజన్ అధ్యక్షుడిగా తిరుమలశెట్టి అప్పారావు



అశ్వారావుపేట, ప్రజా దర్బార్ జూన్ 9: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి యు డబ్ల్యూ జె (ఐజేయు) డివిజన్ అధ్యక్షుడిగా అశ్వారావుపేట పట్టణానికి చెందిన పాత్రికేయులు తిరుమలశెట్టి అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన టి యు డబ్ల్యూ జె (ఐజేయు) డివిజన్ మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ముత్యం ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టుల సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. డివిజన్ పరిధిలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, రిపోర్టర్లు మహాసభకు హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. అనంతరం తిరుమలశెట్టి అప్పారావును డివిజన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తిరుమలశెట్టి అప్పారావు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వమే బాధ్యత


**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్**



రామకృష్ణాపూర్, జూన్09(ప్రజాదర్బార్): రాష్ట్రంలో నేటి ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణం కాదని, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు విధానాలే కారణమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల కాంట్రాక్టర్ల సమావేశంలో క్యాతనపల్లి ఆర్ఓబీ బిల్లులపై మంత్రి గడ్డం వివేకానందపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ ఉద్దేశంతో కూడినవేనని ఖండించారు. గత ప్రభుత్వ హయాంలోనే టెండర్ పూర్తయినా రెండేళ్లలో ముగించాల్సిన పనులను అసంపూర్తిగా వదిలేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. రైల్వే గేట్ సమస్యతో ప్రజలు పడిన ఇబ్బందులను గమనించి, మంత్రి వివేకానంద ప్రత్యేక చొరవతోనే ఆర్ఓబీని అందుబాటులోకి తెచ్చారని గుర్తుచేశారు. బిల్లుల చెల్లింపునకు మంత్రి ఎంతో కృషి చేశారని, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకల సురేందర్, ఎల్పుల సత్యనారాయణ, పైడాకుల శ్రీనివాస్, బైర మల్లేష్, జోగుల వెంకటేశ్వర్లు, ఇబ్రహీం, నర్సయ్య, సృజన, జాలిగపు రాజేశ్వరి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కల్కి భగవతి, భగవానుల కళ్యాణ మహోత్సవం





**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**- 500 ల మందికి అన్న ప్రసాద వితరణ**

కామారెడ్డిజిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 9 :కామారెడ్డి జిల్లా కేంద్రం లోని కల్కి ఆలయంలో కల్కి భగవతి, భగవానుల కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు,500ల మంది ప్రసాదాన్ని స్వీకరించి అమ్మ భగవానుల ఆశీర్వాదాన్ని స్వీకరించారు,అన్న ప్రసాద వితరణ, కళ్యాణ కార్యక్రమాలకు సహకరించిన దాతలకు ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రంచంద్రశేఖర్, ఎర్రం విజయ్,డాక్టర్ బాలు,సిద్ధంశెట్టి శ్రీనివాస్,పార్శి శ్రీనివాస్, పాత స్వరూప, పప్పులరాజు శ్రావణి,పబ్బ స్వప్న వేణు,ఎర్రం ప్రసన్న, నాగరాణి, కొమిరిశెట్టి దిగంబర్ పావన,కస్వ వెంకటేష్, శనిశెట్టి శ్రీనివాస్ పద్మ, ఎల్లంకి సుదర్శన్,నంగునూరి కాశీనాథం, జైపాల్ రెడ్డి,లక్ష్మీ రాజం, దోమకొండ శ్రీనివాస్,కళ్ళెం సత్యం, కుంభాల లక్ష్మణ్ యాదవ్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ప్రోత్సహించాలి

**పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ యూసేఫ్**




సదాశివనగర్, జూన్ 9: (ప్రజాదర్బార్ ప్రతినిధి): సదాశివనగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యూసేఫ్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంల సదాశివనగర్ సర్పంచ్ వంకాయల శిరీష రవి ,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా బస్సుల ప్రారంభోత్సవానికి హాజరైన సమాఖ్య





సదాశివనగర్, జూన్ 9: (ప్రజాదర్బార్ ప్రతినిధి)సదాశివనగర్ మండల సమాఖ్య ప్రతినిధులు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మహిళా సమాఖ్య బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలివెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరు కానున్నట్టు వారు వెల్లడించారు. సదాశివనగర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన బస్సులో ప్రతినిధులు హైదరాబాద్‌కు ప్రయాణించి కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగిన ప్రారంభోత్సవాన్ని వారు ప్రత్యక్షంగా వీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ప్రతినిధులు తెలిపారు. మండల సమాఖ్య అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది ఒక ముఖ్య ఘట్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ పి యం ప్రసాద్, మండల అధ్యక్షురాలు బాలం భాయి, కోశాధికారి భూదేవి, సీసీలు అంజయ్య, రాజు, అంజ గౌడ్, నరేందర్ రెడ్డి, ఈ సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారమే ఎస్టియు లక్ష్యం

**వనపర్తి జిల్లా అధ్యక్షులు నరసింహానాయుడు**

**ఘనంగా ఎస్ టి యు ఆవిర్భావ దినోత్సవం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 ( ప్రజా దర్బార్ ): విద్యా మరియు ఉపాధ్యాయ రంగంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా స్టేట్ టీచర్స్ యూనియన్ (శాఖ) నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు నరసింహానాయుడు పేర్కొన్నారు. ఎస్ టి యు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా సంఘ కార్యాలయంలో ఆయన ఘనంగా పతాకావిష్కరణ చేశారు. ?ఈ సందర్భంగా నరసింహానాయుడు మాట్లాడుతూ.. 1947లో స్థాపించబడిన స్టేట్ టీచర్స్ యూనియన్ నేటితో 80 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని హర్షం వ్యక్తం చేశారు. నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, మరియు విద్యాభివృద్ధి కోసం సంఘం అలుపెరగని పోరాటం చేస్తోందని కొనియాడారు. ఉపాధ్యాయుల వేతనాలు, పదోన్నతులు, సేవా భద్రత వంటి ఎన్నో కీలకమైన అంశాలపై ఎస్టియు ముందుండి పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తు చేశారు. ?ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, విద్యా రంగంలో వచ్చిన అనేక మార్పులు, సంస్కరణలలో శాఖ ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషించిందని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి, విద్యార్థుల శ్రేయస్సుకు సంఘం చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ 80 సంవత్సరాల ప్రస్థానంలో ఎంతో మంది నిబద్ధత కలిగిన నాయకులు, కార్యకర్తలు తమ రక్తాన్ని ధారపోసి సంఘాన్ని బలోపేతం చేశారన్నారు.

భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో ఉపాధ్యాయ సంక్షేమం, విద్యా నాణ్యత పెంపు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యాలుగా ముందుకు సాగుతామని ఆయన పిలుపునిచ్చారు. ?ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఎస్టియు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. హరిప్రసాద్, పూర్వ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎస్ టి యు ముఖ్య నాయకులు ఎండి. మైనరుద్దీన్, కె. ఈశ్వర్ గౌడ్, జి. వెంకటేశ్వర్ రెడ్డి, కే. రామచందర్, వెంకటేష్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శివశంకర్, సత్యనారాయణ తదితర ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరలను వెంటనే తగ్గించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**



రామకృష్ణాపూర్,జూన్09(ప్రజాదర్బార్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రామకృష్ణాపూర్ సిపిఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలపై విపరీతమైన ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుండటంతో పాటు సామాన్యుల ఆదాయాలు పెరగక జీవనం సాగించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఇంధన ధరలపై సబ్సిడీ ఇచ్చి వెంటనే ధరలను తగ్గించాలని కోరారు. పెరిగిన ధరలకు నిరసనగా బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మారావుపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



సదాశివనగర్, జూన్ 9 (ప్రజాదర్బార్/ ప్రతినిధి ): సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించగా, పార్టీ గ్రామ కమిటీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల మైపాల్ రెడ్డి తెలిపారు. సమావేశంలో గ్రామ స్థాయి పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ముందుకు సాగడం వంటి అంశాలపై చర్చ జరిగింది. అనంతరం అందరి సమ్మతితో సాయిలును గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు నాయకులు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన సాయిలు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కార్యకర్తలందరినీ కలుపుకుని ప్రజల సమస్యలపై పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాడాల భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, నాయకులు గౌస్, నాగరాజు, ఏనుగు సంజీవరెడ్డి, నవీన్ రావు, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించండి

**- డీఈవో సిద్ధార్థ రెడ్డి**




గోవిందరావుపేట, జూన్ 9: (ప్రజాదర్బార్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఈవో స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. ప్రభుత్వ బడుల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లపు మహేష్, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, మాలోత్ శంకర్, తేజావత్ హుని, లిక్కి కుమారస్వామి, కూరాకుల సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానస సరోవర యాత్రకు బయలుదేరిన బిబిపేట ఆర్యవైశ్యులు



(ప్రజా దర్బార్ ) బిబిపేట బిబిపేట మండల కేంద్రం నుండి సోమవారం రోజు మానస సరోవర యాత్రకు వెళ్లిన భక్తులు పరమశివుడు ఆవాసం ఉండే కైలాస పర్వతం లో గల మానససరోవర్ యాత్రకు బీబీపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులు మురికి శ్రీనివాస్ మరియు తో డుపునూరి రమేష్, ఎర్రం ప్రసాద్ దంపతుల సమేతంగా తరలి వెళ్లారు
12 రోజులు సాగే క్లిష్టతరమైన యాత్ర విజయవంతంగా ముగించాలని ఆ పరమశివుని కోరుతున్నాము

# నాణ్యత లో రాజీ పడొద్దు.



బెల్లంపల్లి టౌన్,జూన్9(ప్రజాదర్బార్) బెల్లంపల్లి పట్టణం 19వ వార్డ్‌లో5లక్షల మున్సిపల్ నిదులతో చేపట్టిన నూతన కల్వర్ట్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బస్తి ప్రజలు, వాహన దారుల రవాణా ఇబ్బం దులను దృష్టిలోఉంచుకొని పనులను నాణ్యత తో, అత్యంత త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశిం చారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ , సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వారావుపేట అభివృద్ధి నా బాధ్యత.... మంత్రి పొంగులేటి

## - రూ.250 కోట్ల యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన. - అర్బన్ పార్క్ పనులకు శ్రీకారం!

## - జిల్లా మంత్రుల సహకారంతో పేట అభివృద్ధికి పరాలజల్లు..... ఎమ్మెల్యే జారే



అశ్వారావుపేట, ప్రజాదర్బార్ జూన్ 09: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా నా బాధ్యత అని, అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేస్తాము అని ఎమ్మెల్యే జారే ఎంతో పట్టుదలతో ఉన్నారు అని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిత్యం ప్రజలతో ఉంటూ నడుచుకుంటున్న తీరం అభినందనీయమని మీ జారే ప్రజల మనిషి అని నియోజవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంగళవారం పాల్గొన్న. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. సంక్షేమం తో పాటు సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

### పేదల సొంతింటి కలకు రూపం

దమ్మపేట మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతిపేద కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదు రుచూస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇళ్లను పొందిన లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా

దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. వర్షాకాలంలో గ్రామస్తులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించేందుకు ఈ రహదారులను నిర్మించినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి మౌలిక సదుపా యాలు కీలకమని పేర్కొన్న మంత్రి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు, విద్యుత్ సౌకర్యాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి పట్టణాలకు ధీటుగా తీర్చిదిద్దాల నే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమన్వయం చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

### రూ.250 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్

అశ్వారావుపేట పట్టణంలో రూ.250 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యా రంగంలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నగర స్థాయి విద్యా సదుపాయాలు అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ విద్యాసంస్థలో ఆధునిక తరగతి గదులు, డిజిటల్ ల్యాబ్‌లు, సైన్స్, కంప్యూటర్ ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ సౌకర్యాలు, అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దే విద్యా కేంద్రంగా ఇది నిలవనుందని పేర్కొన్నారు.

### విద్యా రంగంలో కొత్త మైలురాయి

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, జిల్లా మంత్రుల సహకారంతో నియోజవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని అశ్వారావుపేటకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం చారిత్రాత్మక పరిణామమన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యుత్తమ విద్యా సదుపాయాలు స్థానికంగానే పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొస్తున్నామని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు.

### అర్బన్ పార్క్‌తో మున్సిపాలిటీకి కొత్త అందం.... ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్క్ నిర్మాణ పనులకు కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో



పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా పార్కును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇందులో వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలు, ఓపెన్ జిమ్,విశ్రాంతి మండపాలు, పచ్చని వనరులు, అలంకార మొక్కలు, ఆధునిక లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పార్క్ పూర్తయిన అనంతరం అశ్వారావుపేట ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించే కేంద్రంగా మారుతుందని, పట్టణ సుందరీకర ణలో భాగంగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.


### ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, గృహ నిర్మాణం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమలక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కార చర్యలు చేపడుతున్నామని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరే వరకు తమ కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, తహసిల్దార్ దాసరి కిషోర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు,మున్సిపాలిటీ కమిషనర్ దిలీప్ రెడ్డి, చైర్మన్ జూపల్లిశశికళ రమేష్, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు వివిధ శాఖల అధికారుల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ కెరామెరి మండలాల్లో

# వర్షాకాల ప్రమాద ఘంటికలు..!?



## ఇప్పటికైనా స్పందించకపోతే ప్రజల కష్టాలకు ఎవరు బాధ్యత..?

### జైనూర్ - సిర్పూర్ (యు) - లింగాపూర్ కెరామెరి మండలాల్లో వర్షాకాల సమస్యలపై తీవ్ర ఆందోళన..!

### అసంపూర్తి వంతెనలు, ప్రమాదకర వాగులు, దెబ్బతిన్న రహదారులతో ప్రజల అవస్థలు

### జిల్లా అధికారులు, మండల అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్..

**ప్రజాదర్బార్ ప్రత్యేక కథనం - జిల్లా మండల అధికారుల దృష్టికి**

గ్రామీణ ప్రాంతాల్లో ఏళ్లుగా పేరుకుపోయిన మౌలిక సమస్యలు కూడా ప్రభుత్వ దృష్టికి వెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల్లో ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పటికీ శాశ్వత పరిష్కారానికి నోచుకోకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ప్రతి సంవత్సరం వర్షాలు మొదలవుతాయంటే ఈ మూడు మండలాల ప్రజల్లో ఆందోళన మొదలవుతోంది. వాగులు పొంగిపొర్లుతాయేమో, రహదారులు తెగిపోతాయేమో, గ్రామాలు బయట ప్రపంచంతో సంబంధాలు కోల్పోతాయేమో అనే భయం

న్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాల్సిన రోగులు, గర్భిణీలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడినా సరైన రవాణా సౌకర్యం లేక ప్రజలు తీవ్ర కష్టాలు పడాల్సి వస్తోంది.

### వర్షాలు వస్తే గ్రామాలు ద్వీపాలుగా మారుతున్నాయి

జిల్లాలోని అనేక గ్రామాలు చిన్న వాగులు, వంకల మధ్య ఉన్నాయి. సాధారణ రోజుల్లో పెద్ద సమస్యగా కనిపించని ఈ వాగులు వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతున్నాయి. కొన్ని గంటలపాటు కురిసే భారీ వర్షానికే వాగులు పొంగిపొర్లి గ్రామాలకు వెళ్లే మార్గాలను మూసివేస్తున్నాయి. ఫలితంగా ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. వ్యవసాయ పనులు నిలిచిపోతున్నాయి. అత్యవసర సేవలు అందడం కష్టమవుతోంది. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేక చదువుకు దూరమవుతు





వెంటాడుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు వర్షాకాలానికి ముందు హామీలు ఇవ్వడం తప్ప సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఏళ్లుగా పూర్తి కాని వంతెనలు... ప్రజల సహనానికి పరీక్ష

జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ కెరామెరి మండలాల పరిధిలోని పలు గ్రామాలకు ప్రధాన సమస్య వంతెనల కొరత. ముఖ్యంగా అనార్‌పల్లి, లక్మాపూర్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న వంతెనలు ఏళ్లుగా పూర్తికాకపోవడం ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. నిర్మాణ పనులు ప్రారంభమైనప్పుడు గ్రామ ప్రజలు తమ సమస్యలు తీరిపోతాయని ఆశించారు. కానీ సంవత్సరాలు గడుస్తున్నా పనులు పూర్తి కాకపోవడంతో ప్రజల్లో నిరాశ నెలకొంది.

ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య మళ్లీమళ్లీ తలెత్తుతోంది. వాగులు ఉప్పొంగిన సమయంలో గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నారు. ఉద్యోగులు, కూలీలు తమ పనులకు వెళ్లలేక ఆదాయం కోల్పోతున్నారు.

### పాడైన రహదారులతో ప్రయాణమే సాహసం

మూడు మండలాల్లోని అనేక గ్రామీణ రహదారులు ఇప్పటికే అధ్వాన్నంగా మారాయి. వర్షాలు ప్రారంభమైతే పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉంది. గుంతలతో నిండిపోయిన రహదారులు, దెబ్బతిన్న కల్వర్టులు, పక్కకు కూలిపోతున్న రోడ్లు వాహనదారులకు పెద్ద సవాలుగా మారుతున్నాయి. అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని పరిస్థితులు తరచూ ఏర్పడుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ముగిసిన తర్వాత మరమ్మతులు చేపట్టడం కాకుండా, ముందుగానే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రాణాలను పణంగా పెట్టి వాగులు దాటుతున్న ప్రజలు

వర్షాకాలంలో వాగులు ఉప్పొంగినా ప్రజలు తమ అవసరాల కోసం ప్రయాణాలు ఆపలేరు. దీంతో కొందరు ప్రమాదకర పరిస్థితుల్లోనే వాగులు దాటాల్సి వస్తోంది. రైతులుతమ పంటలను మార్కెట్లకు తీసుకెళ్లడానికి, విద్యార్థులు పరీక్షలకు హాజరుకావడానికి, రోగులు వైద్యం కోసం వెళ్లడానికి ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సి వస్తోంది. గతంలో జిల్లాలో పలు ప్రాంతాల్లో వాగులు దాటే సమయంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ప్రజలకు గుర్తున్నాయి. అయినప్పటికీ ప్రమాదకర ప్రాంతాల్లో సరైన హెచ్చరిక బోర్డులు, రక్షణ గోడలు, భద్రతా చర్యలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

### వర్షాలు వస్తున్నాయని తెలిసినా ముందస్తు ప్రణాళిక ఎక్కడ?

వాతావరణ శాఖ ప్రతి సంవత్సరం ముందుగానే వర్షాలపై హెచ్చరికలు జారీ చేస్తోంది. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవడంలో సంబంధిత శాఖలు విఫలమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ప్రమాదకర వాగుల గుర్తింపు, రహదారుల మరమ్మతులు, వంతెనల నిర్మాణాల పూర్తి, వరద ప్రభావిత గ్రామాల జాబితా తయారీ, అత్యవసర సహాయక బృందాల ఏర్పాటు వంటి చర్యలు ముందుగానే చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆ స్థాయిలో పనులు కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ప్రమాదకర వాగులు, అసంపూర్తి వంతెనలు, దెబ్బతిన్న రహదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నాలుగు మండలాల్లో వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించాలి

**IN THE SUPREME COURT OF INDIA CRIMINAL ORIGINAL JURISDICTION**

**TRANSFER PETITION (CRIMINAL) No(s) 340-341 OF 2024**
**WITH**
**I.A. No. 89987/2024-APPLICATION FOR STAY APPLICATION**
**AND**
**I.A. No. 304362/2025-APPLICATION FOR DISCHARGE OF ADVOCATE ON RECORD**
**AND**
**I.A. No. 85179/2026-APPLICATION FOR APPLICATION UNDER ORDER V RULE 20 CPC FOR EFFECTING SERVICE THROUGH PUBLICATION**

MADDIMADUGU ARUNA ...Petitioner(s)
VERSUS
MADDIMADUGU VARA PRASAD AND OTHERS ...Respondent(s)

To,
1. **PERAWALA LALITHAMMA,** R/O 20-22 K CHIKANAGAR, DISTRICT-SECUNDERABAD, TELANGANA - PID: 154055/2026 FOR R[5] IN IN T.P. (CRL.) NO. 340/2024 T.P.(CRL.) NO.340-341/2024 (SEC II)
2. **JILLA BHARATHAMNA** W/O LATE JILLA ONAIAH, R/O SBI COLONY, GANDHINAGAR, MURADABD, DISTRICT-HYDERABAD, TELANGANA - PID: 154056/2026 FOR R[6] IN T.P. (CRL.) NO. 340/2024T.P.(CRL.) NO.340-341/2024 (SEC II)
3. **PERAWALA SIMON,** R/O SBI COLONY, GANDHINAGAR, MURADABAD, DISTRICT-HYDERABAD, TELANGANA - PID: 154057/2026 FOR R[7] IN IN T.P. (CRL.) NO. 340/2024T.P.(CRL.) NO.340-341/2024 (SEC II)

WHEREAS the Petition filed by **Mr. HIMANSHU SHEKHAR,** Advocate for the petitioner was listed for preliminary hearing before this Court on **18th April, 2024** and the Court passed the following order:

**"Issue notice to the respondents. In the meantime, there shall be stay of the further proceedings of the following cases:-**

**(i) D.V.C. No. 31 of 2018, titled as "Maddimadugu Aruna Vs. Maddimadugu Vara Prasad and Ors.", pending in the Court of Judicial First Class Magistrate (Spl. Mobile) at Nalgonda, Telangana and;**

**(ii) M.C. No. 21 of 2019, titled as "Maddimadugu @ Paidimarry Aruna &Ors. Vs. Maddimadugu Vara Prasad", pending in the Family Court-Cum-III Additional Sessions Judge at Nalgonda, Telangana.**

the matter was listed for hearing before this Court on **22-05-2026**, and the Court passed the following order:

**L.A. No.85179 of 2026**
1. **The prayer made in this application is for permitting substituted service of unserved respondent Nos.5 to 7 through the mode of paper publication.**
2. **It was submitted by the learned advocate for the applicant that despite best efforts, the above respondent Nos.5 to 7 could not be served, therefore, publication through newspapers named 'Capital Information' (English) and 'Prajadarbar (Telugu) may be permitted.**
3. **Respondent Nos. 5 to 7 are permitted to be served by publishing notice in the aforesaid newspapers. For that purpose, the Registry shall issue notice returnable fixing a date after 10 weeks. In the notice to be so issued, it shall be stated in addition to the mentioning of the date of posting of the Transfer Petition, that on the next date, even if above respondent Nos.5 to 7 do not remain present, the Court will proceed to consider the matter even in the absence of aforesaid respondent Nos.5 to 7 to pass orders in accordance with law.**
4. **The applicant shall cooperate with the Registry in completing the formalities for the purposes of paper publication of the notice.**
5. **The application is accordingly allowed.**

**LA. No.304362 of 2025**

**What is prayed in this application is to permit discharge of learned advocate Ms. Rashmi Singhania, who appears as advocate-on-record for the petitioner in Transfer Petition (Crl.) Nos.340-41 of 2024. When the application is considered, it has been found that the instant AOR has given a No Objection Certificate (NOC) to the petitioner as well as to the newly engaged learned counsel for the petitioner.**

In view of above and considering the averments made in the application, the prayer for discharge of learned advocate is granted. Application is allowed.

NOW, THEREFORE, TAKE NOTICE that the above petition along with application for stay will be posted for hearing before this Court on the **06th August, 2026** and will be taken up by this Court on that day at 10.30 O'Clock in the forenoon or so soon thereafter as may be convenient to the court when you may appear before this Court either in person or through an Advocate on record of this Court duly appointed by you in that behalf and show cause to the Court as to why the prayer made in the transfer petition and application for stay may not be granted to the petitioner above-named.

You may file affidavit in opposition to the petition, as provided under Rule 3 Order XXXIX, S.C.R. 2013, not later than one week before the date appointed for hearing of the petition.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance, as aforesaid, no further notice shall be given to you and the matter above-mentioned shall be disposed of in your absence.

Dated this the **02nd June, 2026**

ASSISTANT REGISTRAR

Copy to :-
1. Mr. Himanshu Shekhar (adv.)
2. Mr. Bhuwan Raj (adv.)

ASSISTANT REGISTRAR

**Important Notice**
**LEGAL AID(1)**

(1) Legal Services of an advocate is provided by the Supreme Court Legal Services Committee and the Supreme Court Middle Income Group Legal Aid Society to eligible litigants.

For further information, please contact the Secretary, Supreme Court Legal Services Committee or the Member Secretary, Supreme Court Middle Income Group Legal Aid Society, 107-108, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel Nos. 011-23116353,23116354 (Additional Building Complex) and 011-23381257 (Front Office))

**MEDIATION**

(2) The facility of amicable settlement of disputes by trained mediators in cases pending in the Supreme Court is now available in the Supreme Court.

For further information, please contact the Coordinator, Supreme Court Mediation Centre, 109, Lawyers' Chambers, R.K. Jain Block Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel No. 011-23071432)

# ప్రపంచాన్ని కలవరబెడుతున్న ఏబోలా వైరస్

## ఈ వ్యాధి సోకితే బతకడం కష్ట తరమే. - జాగ్రత్త వహించాలన్న డబ్ల్యూహెచ్ఓ. - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఏబోలా వ్యాధి గ్రస్తుడు. - అప్రమత్తమైన ప్రభుత్వం.


కొత్తూరు, జూన్ 09 (ప్రజా దర్బార్): ఏబోలా వైరస్ ఒక ప్రమాదకరమైన వైరస్ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తూ ఉన్న వైరస్లలో ఇది ఒకటి. ఎబోలా అనేది వైరస్ వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధి.ఈ వ్యాధి సోకిన వ్యక్తి బ్ర తకడం అంత సులభం కాదు.ఇది అంటువ్యాధి కాదు, గాలి ద్వారా సోకదు. వైరస్ సోకిన వ్యక్తిని తాకడం ద్వారా కూడా ఇది ఇతరులకు సోకదు. నీటిద్వారా మాత్రమే అంటే వైరస్ సోకిన వ్యక్తిల శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం ద్వారా మాత్రమే ఇతరుల మనిషి శరీరంలోకి ఇది ప్రవేశిస్తుంది.ఎబోలా వైరస్ మొట్టమొదట 1976లో ఆఫ్రికాలో రెండు వ్యాప్తి సమయంలో కనిపించింది. డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఒక గ్రామానికి సమీపంలో ఉన్నఎబోలానది నుండి ఎబోలాకు ఈ పేరు వచ్చింది. ఎబోలా వైరస్ ఐదు రకాలు. వాటిలో నాలుగు మానవులలో వ్యాధికి కారణమవుతాయి. ఎబోలాఅనేది అరుదైనదే కానీ అత్యంత ప్రమాదకరమైన వైరస్, ఇది జ్వరం, శరీర నొప్పులు విరేచనాలకు కారణమవుతుంది కొన్నిసార్లు శరీరం లోపల వెలుపల రక్తస్రావం అవుతుంది.

**- ఎబోలా వైరస్ సంక్రమణ**

వైరస్ శరీరం గుండా వ్యాపించడంతో, ఇది రోగనిరోధక శక్తిని అవయవాలను దెబ్బతీస్తుంది. అంతిమంగా ఇది రక్తం గడ్డకట్టే కణాల స్థాయిని తగ్గిస్తుంది. ఇది తీవ్రమైన అనియంత్రిత రక్తస్రావంకు దారి తీస్తుంది. ఈ వ్యాధిని ఎబోలా హెమరేజిక్ జ్వరం అని పిలుస్తారు.కాని ఇప్పుడు దీనిని ఎబోలా వైరస్ అని పిలుస్తారు. ఇది సోకిన 90 శాతం మందిని చంపుతుంది.

**- ఎబోలా అంటే ఏమిటి ?**

ఎబోలా అనేది వైరస్ వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధి.వీటిలో ఐదు జాతులు ఉన్నాయి.వాటిలో నాలుగు ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తాయి. శరీరంలోకి ప్రవేశించిన తరువాత ఇది కణాలను చంపు తుంది. వాటిలో కొన్ని మనిషి శరీరంలోకి చేరిన తరువాత చనిపో తాయి. ఇది రోగనిరోధక శక్తిని నాశనం చేస్తుంది.శరీరం లోపల



భారీ రక్తస్రావం కలిగిస్తుంది. దాదాపు ప్రతి అవయవాన్ని దెబ్బతీ స్తుంది. వైరస్ సోకితే భయానకంగా ఉంటుంది. కానీ ఇది కూడా చాలా అరుదు. సోకిన వ్యక్తి శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం నుండి మాత్రమే ఇతరులకు మనిషి శరీరంలోకి ఇది ప్రవేశిస్తుంది.

**-ఎబోలా ఎలా వస్తుంది?**

జలుబు, ఇన్ఫెక్షన్లు, ఎంజా లేదా మీజిల్స్ వంటి సాధారణ వైరస్ల వలె ఎబోలా అంటువ్యాధి కాదు.

ఇది కోతి.చింప్ లేదా ఫ్రూట్ బ్యాట్ వంటి సోకిన జంతువు చర్మం లేదా శారీరక ద్రవాలతో పరిచయం ద్వారా ప్రజలకు వ్యాపిస్తుంది. అప్పుడు అది వ్యక్తి నుండి వ్యక్తికి అదే విధంగా కదులుతుంది. జబ్బుపడిన వ్యక్తిని చూసుకునేవారు లేదా వ్యాధితో మరణించిన వారిని పాతిపెట్టిన వారు అతి చనువు అయిన సంబంధం ఉన్నవారికి ఇది సోకుతుంది. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలి.ఎబోలా పొందడానికి ఇతర మార్గాలు కలుషితమైన సూదులు లేదా ఉపరితలాలను తాకడం.గాలి, నీరు లేదా ఆహారం నుండి ఎబోలా పొందలేరు. ఎబోలా ఉన్న కానీ లక్షణాలు లేని వ్యక్తి వ్యాధిని వ్యాప్తి చేయలేరు.

**-ఎబోలా లక్షణాలు ఏమిటి?**

ప్రారంభంలో ఎబోలా ఫ్లూ లేదా ఇతర అనారోగ్యాల వలె అనిపించవచ్చు. సంక్రమణ తర్వాత 2 నుండి 21 రోజుల వరకు లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా తీవ్ర జ్వరం,తలనొప్పి,కీళ్ల, కండరాల నొప్పులు,గొంతు మంట,బలహీనత,కడుపు నొప్పి,ఆకలి లేకపోవడం,వ్యాధి తీవ్రమవుతున్నప్పుడు, ఇది శరీరం లోపల, అలాగే కళ్ళు, చెవులు ముక్కు నుండి రక్తస్రావం కలిగిస్తుంది. కొంతమంది రక్తాన్ని వాంతి చేస్తారు, లేదా దగ్గుతారు, నెత్తుటి విరేచనాలు కలిగి ఉంటారు, దద్దుర్లు వంటి లక్షణాల నుండి ఒక వ్యక్తికి ఎబోలా ఉందో లేదో కొన్నిసార్లు చెప్పడం కష్టం. కలరా లేదా మలేరియా వంటి ఇతర వ్యాధులను తోసిపుచ్చడానికి వైద్యులు పరీక్షించవచ్చు.రక్తం కణజాల పరీక్షలు కూడా ఎబోలాను నిర్ధారిస్తాయి.

**- ఎబోలాకు ఎలా చికిత్స**

ఎబోలాకు చికిత్స లేదు, పరిశోధకులు దానిపై పని చేస్తున్నారు. ఎబోలా చికిత్స కోసం రెండు మందుల చికిత్సలు ఆమోదించబడ్డాయి. ఇన్మాజెబ్ మూడు మోనోక్లోనల్ యాంటీబాడీస్ (అటోల్టివిమాబ్, మాఫ్టివిమాబ్ ఒడెసివిమాబ్-ఎబ్న్) మిశ్రమం. అన్సువిమాబ్-జైక్ల్ (ఎబాంగా) ఒక మోనోక్లోనల్ యాంటీబాడీ, ఇది ఇంజెక్షన్‌గా ఇవ్వబడుతుంది. ఇది సెల్ రిసెప్టర్ నుండి వైరస్ ను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది కణంలోకి ప్రవేశించకుండా చేస్తుంది.వైద్యులు ఎబోలా లక్షణాలను వీటితో పరీక్షి స్తారు.ద్రవాలు ఎలక్ట్రోలైట్స్,ఆక్సిజన్ రక్తపోటు మందులు,రక్త మార్పిడి ఇతర ఇన్ఫెక్షన్లకు చికిత్సలు కొనసాగుతుంది.

**-ఎబోలాను ఎలా నివారించగలరు?**

ఎబోలాను నివారించడానికి వ్యాక్సిన్ ఉంది, కానీ (ఎర్వెబో) వైరస్ జైర్ రకం జాతిని మాత్రమే నివారిస్తుంది. వైరస్ ఉన్న ప్రాంతాలకు వెళ్లకపోవడమే రోగికి దూరంగా ఉండాలి ఇదే ఉత్తమ మార్గం. ఎబోలా ఉన్న ప్రాంతాల్లో ఈ జంతువులు ఎబోలాను ప్రజలకు వ్యాపిస్తాయి. కాబట్టి గబ్బిలాలు, కోతులు, చింపాంజీలు గొరిల్లాతో సంబంధాన్ని నివారించండి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి వ్యాక్సిన్ పొం దవచ్చు. ఆరోగ్య సంరక్షణ కార్మికులు ఎబోలా ఉన్న వ్యక్తుల వద్దకు వెళ్ళవలసి వచ్చినప్పుడల్లా ముసుగులు, చేతి తొడుగులు ధరించడం ద్వారా సంక్రమణను నివారించవచ్చు.

**-అప్రమత్తం**

కరోనా వైరస్‌తో ప్రపంచం 2020,2021లో ఈ వ్యాధి ప్రాణాంతక ఎబోలా వైరస్ విజృంభిస్తున్నది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తం చేసింది. ఆఫ్రికాలోని పలు దేశాల్లో ఎబోలా విజృంభించింది. గినియాలో ఈ వ్యాధి 2021 జనవరిలో ఐదుగురు మరణించారు. మరిన్ని దేశాలకు వైరస్ ముప్పు పొంచి ఉన్న ప్రమాదంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆఫ్రికాలోని ఆరు దేశాలను హెచ్చరించింది. 2021 జనవరి వరకు 300 ఎబోలా కేసులను కాంగో దేశంలోనే గుర్తించినట్లు డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి మార్గరెట్ హారిస్ తెలిపారు. గినియాలో సుమారు 109 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. మరో రెండు దేశాల్లోనూ ఎబోలా కేసులు గుర్తించి, మూలాలను తెలుసుకునేందుకు నమూనాలను విశ్లేషిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. 2013,16 సంవత్సరాలలో ఎబోలా వైరస్ ప్రపంచాన్ని కుదిపి వేసి 30 వేల మంది వరకు ఈ వైరస్ బారినపడ్డారు. వీరిలో 11,323 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రధానంగా ఆఫ్రికా దేశాలు. ముఖ్యంగా కాంగోలో ఎబోలా విజృంభించింది.

**శంషాబాద్ ఏయిర్ పోర్ట్ లో..**

ఇటీవలే శంషాబాద్ ఏయిర్ పోర్ట్ లో ఆఫ్రికా నుంచి ఓ ప్రయాణికుడికి ఏబోలా వ్యాధి సోకింది. వెంటనే గుర్తించిన ఏయిర్ పోర్ట్ అధికారులు ప్రయాణికుడికి పరీక్షలు నిర్వహించగా ఏబోలా వ్యాధి సోకినట్లు నిర్ధారణ జరిగింది.దింతో ప్రభుత్వం ఏయిర్ పోర్ట్ లో కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకొని యితర దేశాల నుంచి వచ్చిన ప్రయాణికులకు వ్యాధి పరీక్షలు నిర్వహిస్తోంది.విదేశాల నుంచి వచ్చిన వారిలో దాదాపు 26 మంది అడ్రస్ లు ట్రేస్ కాకపోవడంతో ప్రభుత్వం అత్యవసర సమావేశం నిర్వహించారు.

# ఉత్తమ్ దంపతులపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారిశెట్టి భాస్కర్



కోదాడ,జూన్ 09(ప్రజాదర్బార్): ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, కేసులు పెడతామని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు,మైలారిశెట్టి భాస్కర్‌లు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవ ని,రాజకీయ అక్కసుతో చేసిన వాక్యలు అని అన్నారు.కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగంగా నిరూపించాలని సవాల్ విసిరారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కు అధికారుల నుండి ముడుపులు అందుతున్నాయని ఆరోపించడం సులభమేనని, అయితే ఎవరైనా అధికారి ముడుపులు ఇచ్చినట్లు ఆధారాలతో నిరూపించగలరా అని ప్రశ్నించారు.దొంగే దొంగ అన్న చందంగా" మాజీ ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆయన హయాంలోనే అవినీతి, అక్రమ వసూళ్లు జరిగాయనే ఆరోపణలు అప్పట్లో పత్రికల్లో వచ్చాయని గుర్తు చేశారు. అధికారుల నుంచి అక్రమ వసూళ్లు జరిగాయంటూ అప్పట్లో అనేక కథనాలు వెలువడ్డాయని, వాటిపై ప్రజల్లో తీవ్ర చర్చ జరిగిందని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రజలు తిరస్క రించిన వాస్తవాన్ని అంగీకరించకుండా ప్రస్తుత ప్రజాప్రతినిధులపై ఆ రోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో కోదాడలో ప్రతి వ్యవహారంపై తన ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం జరిగేదని, ప్రస్తుతం మాత్రం ప్రజాస్వామ్య వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ పని స్వేచ్ఛగా చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని, అయినప్పటికీ వాటిని విస్మరించి రాజకీయ విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు.నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు మానుకుని వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తే మరోసారి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి,09 జూన్, (ప్రజాదర్బార్): జిల్లాలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం, ప్రతి చిన్నారికి విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. మంగళవారం రామారెడ్డి మండలం లోనిఎస్సీ కాలనీ లో నిర్వహించిన బడి బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఇంటింటి ప్రచారం ( ప్రతి ఇంటి తలుపు తట్టి ) ద్వారాపాఠశాల వయస్సు కలిగిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాలుగు సంవత్స రాలు పూర్తి చేసిన చిన్నారులకు ప్రీ-ప్రైమరీ తరగతుల్లో, అలాగే ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అడ్మిషన్లు నమోదు చేయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న విద్యార్థులను గుర్తించి నమోదు చేపట్టడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశమై ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.పాఠశాల వయస్సు కలిగిన ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాల ను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యే సమాజాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫారాలు,మధ్యాహ్న భోజన పథకం,త్వరలో ప్రారంభం కానున్న అల్పాహార పథకం, డిజిటల్ విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయనితెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారు లు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని బీజేపీ యువ మోర్చా ధర్నా

చేవెళ్ల,జూన్ 09 (ప్రజాదర్బార్): రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని బీజేపీ యువ మోర్చా బీజేవైఎం అధ్యక్షులు కుండే గణేష్ డిమాండ్ చేశారు.విద్యార్థులు,తల్లిదండ్రులపై పెరుగుతున్న ఫీజుల భారాన్ని తగ్గించేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి,మహేందర్ లతో కలిసి మసాబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యా కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారుసంయుక్తంగా మాట్లాడుతూ,ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతూ విద్యార్థులు,వారి తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యను వ్యాపారంగామార్చకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ యువ మోర్చా పిలుపు మేరకు నిర్వహించిన ఈ ధర్నాలో




పాల్గొన్న కార్యకర్తలు ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్ర మంలో బీజేవైఎం నాయకులు మధుకర్,రాఘవేంద్ర చారి,జైసిం హా,శ్రీతమ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయభివృద్ధి పై నేల తల్లి సమావేశం

కోహిర్ జూన్ 09 (ప్రజాదర్బార్) కోహిర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో మహిళా రైతులు కేవలం సాగుకే పరిమితం కాకుండా స్వయం శక్తితో ఉత్పత్తి దారులుగా ఎదిగి ఆర్థికాభివృద్ధి సాధించాలని పలువురు వ్యవసాయ నిపుణులు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు కోహీర్‌లోని రైతు వేదికలో నేల తల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతు మహిళా ఉత్పత్తి దారుల జనరల్ బాడీ మీటింగ్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ కేవీకే జహీరాబాద్ ప్రతినిధి శైలజ మాట్లాడుతూ రసాయనాలకు స్వస్తి పలికి జీవ రసాయనాల ద్వారా పంటలను సాగు చేయడం వల్ల ఆరోగ్యకరమైన దిగు బడులతో పాటు భూసారం కూడా పెరుగుతుందన్నారు. సూచించారు. ఇక్రిశాట్ ప్రతినిధి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను నేరుగా విక్రయించకుండా ప్రాసెసింగ్ చేసి విలువ జోడించిన ఉత్పత్తులుగా మార్చడం ద్వారా మార్కెట్‌లో మంచి ధరలభిస్తుందన్నారు. ఇందుకోసం తమ సంస్థ శిక్షణ కల్పిస్తుందని హామీ ఇచ్చారు. డీపీఎం డాక్టర్ మల్లేశం మాట్లాడుతూ రైతు సంఘాలను




బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రొడ్యూసర్ కంపెనీలు పనిచేయాలని, భవిష్యత్తు ప్రణాళికలతో ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పుకోవడం వల్ల మహిళా రైతులు ఆర్థికంగా స్వతంత్రులు కావచ్చని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి సునీత, అగ్రికల్చర్ ఏఓ,ఏపీఎంలు శివకుమార్, కుమార్,ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ సురేఖ, వైస్ చైర్మన్ చంద్రకళ, అధ్యక్షురాలు చంద్రకళ, రైతు సంఘాల సభ్యులు, సీసీలు, వీఓఏలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు మరో ముందడుగు

## - సిర్పూర్ (యు) మండల సమాఖ్యకు సబ్సిడీ ఆర్టీసీ బస్సు మంజూరు

సిర్పూర్ (యు) ప్రజాదర్బార్ న్యూస్ జూన్ 9: మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా సంఘాల ఆదాయ వనరులను విస్తరించేందుకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఆర్టీసీ బస్సుల్లో భాగంగా సిర్పూర్ (యు) మండల సమాఖ్యకు ఒక బస్సు మంజూరైంది.ఈ బస్సును మంగళవారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ (యు) మండలం నుంచి మండల సమాఖ్య సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఏపీఎం, సీసీలు తదితరులు హైదరాబాద్‌కు బయలుదేరారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 553 మహిళా శక్తి బస్సులను ప్రారంభించనుండగా, అదే వేదికపై డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాల మంజూరుకు సంబంధించిన జీవోను విడుదల చేయనున్నారు. అలాగే మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ సబ్సిడీ కింద రూ.500 కోట్ల నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేయనుంది.ఏపీఎం మైస రమేష్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి సెర్ప్ ద్వారా ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సిర్పూర్ (యు) మండల సమాఖ్యకు మంజూరైన బస్సుకు ప్రభుత్వం 65 శాతం సబ్సిడీ అందించగా, మిగిలిన 35 శాతం బ్యాంకు లింకేజీ రుణం ద్వారా సమకూర్చినట్లు తెలిపారు. ఈ బస్సు నిర్వహణ కోసం టీజీ ఆర్టీసీ భూపాలపల్లి డిపోతో నెలకు రూ.69,450 అద్దె ప్రాతిపదికన ఒప్పందం (ఎంఓయూ) కుదిరిందని పేర్కొన్నారు.సిర్పూర్ (యు) మండల సమాఖ్య పరిధిలో ప్రస్తుతం 320 స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీలు), 3,310 మంది మహిళా సభ్యులు ఉన్నారని తెలిపారు.




# హుజూర్‌నగర్‌లో ఆరుగురి గంజాయి ముఠా అరెస్ట్.. 1.5 కేజీల గంజాయి స్వాధీనం



ప్రజాదర్బార్ హుజుర్నగర్ జూన్9:హుజూర్‌నగర్ పట్టణ శివారులో గంజాయివిక్రయాలకు పాల్పడుతున్న ముఠాపై పక్కా సమాచారం తో పోలీసులు దాడినిర్వహించి ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో నిందితుల వద్ద నుంచి సుమారు 75 వేల విలువగల 1.5 కిలోల గంజాయి, ఒక స్కూటీ, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడు కొప్పుల శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్‌లోని అరకు ప్రాంతం నుంచి గంజాయిని తీసుకువచ్చి ఖమ్మం, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతను మత్తు పదార్థాలబారిన పడకుండా కాపాడేందుకు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Wednesday, June, 10, 2026

# ప్రాణ త్యాగాలకైన సిద్ధమే



**డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసి చైర్మన్ అంబటి ప్రభాకర్. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో ముమ్మాటికీ ప్రజలకు నష్టమే. జెపి, దర్గాలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్ర.**

కొత్తూరు, జూన్ 09 (ప్రజా దర్బార్): ప్రాణ త్యాగాలాకైనా తాము సిద్ధంగా ఉన్నామని డంపింగ్ యార్డ్ ను ఎట్టి పరిస్థులలో ఏర్పాటు జరగనివ్వబొమని డంపింగ్ యార్డ్ ఏర్పాటు వ్యతిరేక జెఏసి నాయకులు స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయవద్దంటూ స్థానిక ప్రజలు, నాయకులు మంగళవారం ఉప్పెనలా కదిలారు. జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర కు జేపి,దర్గా ప్రజలు, చిరు వ్యాపారస్థుల నుంచి విశేష స్పందన లభించింది. జేపి దర్గా పరిధిలోని ప్రజలు, చిరు వ్యాపారస్థులు ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించాలంటే ఇక్కడ డంపింగ్ యార్డ్ రాకూడదని వారంతా ముక్తకంఠంతో నినదించారు. ఈ చైతన్య యాత్రలో నాయకులు,యువకులు, వృద్ధులు, దర్గా చిరు వ్యాపారస్థులు సైతం పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ పనులు ప్రారంభం కాకముందే దాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి అది ఇక్కడికి వస్తే భవిష్యత్తులో మనం ఏమీ చేయలేమని, ఇక్కడి భూములు, వాతావరణం పూర్తిగా కలుషితమైపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విభేదాలను పక్కన పెట్టి ప్రజా సంఘాలు, పార్టీలకు అతీతంగా నాయకులు ఈ పోరాటంలో కలిసికట్టుగా ముందుకు రావాలని జేఏసీ పిలుపునిచ్చింది. ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్మించడం లేదని అధికారుల నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు మన పోరాటం ఆగదని వారు తేల్చి చెప్పారు. లేనిపక్షంలో ఇక్కడి ప్రజల జీవితాలు, భవిష్యత్తు పూర్తిగా ఆగమైపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉనికిని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని స్థానికులు అంటున్నారు. డంపింగ్ ఏర్పాటు జరిగితే జేపి,దర్గా లోని చిరు వ్యాపారస్థుల జీవితాలు అస్తవ్యస్తంగా మారి పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లోనే అతి పవిత్రమైన హాజ్రత్ జహంగీర్ పీర్ దర్గాకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం కూడా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దర్గా లోని వ్యాపారస్థులు డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా తమ సంపూర్ణ మద్దతూ ప్రకటించారు. రాస్తా రోకోలు, ఆందోళనలు, ధర్నాలకు తాము సిద్ధంగా వున్నామని వారు తమ సంపూర్ణ మద్దతూ తెలిపారు. ఎట్టి పరిస్థులలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేదేలే దని ఎంతవరకైనా తాము సిద్ధంగా వున్నామని తెగేసి చెప్పారు. ఈ చైతన్య యాత్రలో నాయకులు అగీరు రవికుమార్ గుప్తా, ఎల్లారం శేఖర్ రెడ్డి, బాసునాయక్, ఖాజా బాయ్, ఎర్రోళ్ల జగన్, గోవింద్ నా యక్, హరి కృష్ణ, షకీల్ తోపాటు నాయకులు, చిరు వ్యాపారస్థులు, జేఏ సి నాయ కులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత్ మాల నిర్మాణంలో.. ప్రజల సౌకర్యార్థం

# “సర్వీసు రోడ్డు”నిర్మించాలని విన్నపం..!

## రాజోలి, వడ్డేపల్లి మండలాల ప్రజలు..







అలంపూర్ నియోజకవర్గం, జూన్ 9 ,(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, రాజోలి ,వడ్డేపల్లి ఉమ్మడి మండలాల ప్రజలకు సౌకర్యార్థం భారత్ మాల ప్రాజెక్టు రహదారికి సర్వీస్ రోడ్డు నిర్మించాలని, ప్రజలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించుకోవడం జరిగింది. భారత్ మాల రహదారి నిర్మించడం వల్ల దేశవ్యాప్తంగా రవాణా సౌకర్యాలు మెరుగవుతున్నప్పటికీ.. స్థానికంగా ఉండే.. రాజోలి,వడ్డేపల్లి మండలాల ప్రజలు మాత్రం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భారత్ మాల రహదారి నిర్మాణం చేపట్టక ముందు రాజోలి,వడ్డేపల్లి మండలాల పరిధిలోని గ్రామాల మధ్య ఉన్న పాతరహదారులు లింకు రోడ్లు లో రాకపోకలు ఉండేవి. కానీ.. భారత్‌మాల రహదారి నిర్మించిన తర్వాత గ్రామాల మధ్య ఉన్న రహదారులు, లింకు రోడ్లు పూర్తిగా తెగిపోవడంతో ప్రజలు నిత్యం కిలోమీటర్ల మేర నడిచి, వారి పొలాలకు పోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రజలు వారి పొలాలకు వ్యవసాయం చేసుకోవడానికి అవసరమైన వ్యవసాయ ట్రాక్టర్లను, పనిముట్లను, తీసుకుపోవడానికి రహదారి లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సేవలకు సరైన మార్గం లేకప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి,ప్రజల సౌకర్యార్థం “భారత్ మాల”రహదారి కి ఇరువైపులాసర్వీసు రోడ్డునుకచ్చితంగా ఏర్పాటు చేయాలని కోరుతూ.. రాజోలిమరియు వడ్డేపల్లి మండలాల ప్రజలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ వద్దంటే వద్దు

**నాయకులు సయ్యద్ రియాజ్ పాషా. - ప్రజలతో కలిసి ఉద్యమం చేసేందుకు సిద్ధం.**

**డంపింగ్ యార్డు ఏర్పాటుకు ముమ్మాటికీ ప్రజావ్యతిరేకత.**



కొత్తూరు,జూన్ 09 (ప్రజా దర్బార్): సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సయ్యద్ రియాజ్ పాషా స్పష్టం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా సయ్యద్ రియాజ్ పాషా మాట్లాడుతూ స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో సుమారు 330 ఎకరాల భూమిని సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందని గుర్తు చేశారు. పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని రైతులు, నిరుద్యోగ యువకులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వార్తలు తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ భూములు, పశుసంపద, గ్రామీణ జీవన విధానం మొత్తం ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులు తమ భూముల విలువ తగ్గిపోతుందనే భయంతో ఉన్నారని, యువత మాత్రం పరిశ్రమల ద్వారా రావాల్సిన ఉపాధి అవకాశాలు కోల్పోతామనే ఆవేదనలో ఉన్నారని తెలిపారు. సిద్దాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పరిశ్రమలను స్వాగతిస్తారని, కానీ కాలుష్యానికి కేంద్రంగా మారే డంపింగ్ యార్డును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోరని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రజాభిప్రాయాన్ని గౌరవించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేసి, ఉపాధి కల్పించే పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల మనోభావాలను విస్మరించి ముందుకు వెళితే గ్రామాలన్నింటినీ ఏకం చేసి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. జేపి, దర్గాలోని చిరు వ్యాపారస్థులు, ఇన్ముల్ నర్వ గ్రామ ప్రజలతో కలిసి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్రలు ఆందోళనలు చెపడతామని అయన పేర్కొన్నారు.

# ఈనెల 11న లక్ష్మీ నరసింహా స్వామి క్షేత్రంలో బహిరంగ వేలం పాటలు



మంగపేట,జూన్ 09 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల కొండలపై వెలిసి ఉన్న ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 11న ఉదయం 11 గంటలకు దేవస్థానం పరిధిలోగల వ్యాపారాలు నిర్వహించుటకు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్మాణాధికారి ఎం. వీరస్వామి తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ జూన్ 15 , 2026 నుంచి 2027 ఏప్రిల్ 15 వరకు కొబ్బరికాయలు పూజ సామాగ్రి విక్రయించుకునే హక్కు కోసం రూ. 50,000 లు దార దత్తు సొమ్ము చెల్లించాలన్నారు. అదేవిధంగా కొబ్బరికాయలు పూజా సామాగ్రి విక్రయించుకునే రెండవ షాపు కోసం రూ. 50,000లు చెల్లించి ఆసక్తిగల వ్యాపారులు బహిరంగ వేలం పాటలో దక్కించుకోవాలన్నారు. అదేవిధంగా క్యాంటీన్ నెంబర్ వన్‌నడుపును హక్కు, క్యాంటీన్ నంబర్ టు నడుపుకునే హక్కు ఒక్కొక్క షాపుకు రూ .25000లు, ధారా దత్తు సొమ్ము చెల్లించాలని పేర్కొన్నారు. అదేవిధంగా గాజులు, దేవుని పటాలు విక్రయించుకుని హక్కు నెంబర్ వన్ షాప్ కు, నెంబర్ 2 షాపుకు రూ. 25000లు చెల్లించాలని తెలిపారు. ద్వారా దత్తు సొమ్ము చెల్లించి బహిరంగ వేలం పాటలలో వ్యాపారులు పాల్గొనాలని ఈవో వీరస్వామి కోరారు.

# అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ - పూరి గుడిసె లేని జిల్లాగా తీర్చిదిద్దాలి**



రామారెడ్డి 10జూన్, (ప్రజాదర్బార్ ): జిల్లాలో ఒక్క పూరిగుడిసె కూడా లేకుండా పూరిగుడిసెలు లేని జిల్లాగా కామారెడ్డిని తీర్చి దిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. రామారెడ్డి మండలంలోని వడ్డెర కాలనీ సందర్శించి పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలో పర్యటించిన సందర్భంగా పూరిగుడిసెల్లో నివసిస్తు న్న కుటుంబాల పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, గృహ సౌకర్యం లేని అర్హుల వివరాల ను క్షేత్రస్థాయిలో సేకరించి ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణానికి సంబంధించి పూరి గుడిసెలో ఉన్న వారిని గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని, పేమెంట్ సమస్యలు తలెత్తితే ఏపీఎం ద్వారా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. నిజమైన లబ్ధిదా రులను గుర్తించడంలో ఎలాంటి పొరపాట్లు జర గకుండా గ్రామస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహిం చాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం పొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పనులు వేగవంతం చేయాలని, లబ్ధిదా రులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహ కారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఎంఆర్వో, ఎంపీడీవో నాగేశ్వర్ రావ్, సంబంధిత శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పశువులలో గొంతువాపు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**- పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా మల్దక ల్ మండలం పెద్దపల్లి గ్రామంలో ఉచిత గొంతు వాపు,జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు శిబిరం గ్రామ సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ ఉషతో కలిసి మంగళవారం ప్రారంభించారు. పాల్వాయి పశు వైద్య అధికారిని డా. ఉష మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు ప్రధానంగా వచ్చే వ్యాధులు -గేదెలలో గొంతువాపు మరియు గో జాతి పశువులలో జబ్బ వాపు గొంతువాపు వ్యాధి ఎక్కువగా గేదెలలో వస్తుందని, ఈ వ్యాధిని గురకవ్యాధి అని కూడా అంటారు, గొంతువాపు వ్యాధి లక్ష ణాలు 104-106 జ్వరం, కళ్ళు ఎర్రబడి నీరు కారటం, గొంతు పై భాగాన మెడ కింద వాపు, శ్వాస పీల్చేటప్పుడు పశువులు ఆయాసపడతాయి. జబ్బా వాపు వ్యాధి లక్షణాలు బలంగా ఆరోగ్యంగా ఉన్న గోజాతి పశువులలో ఎక్కు వగా వస్తుంది. జబ్బామరియు తొడ కండరాల పైన వాపు కన పడుతుంది. కావున పశుపోషకులు ముందస్తు జాగ్రత్తగా వ్యాధి నివా రణ టీకాలు వేయించాలి అన్నారు. సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పశు యాజమానులు అప్రమత్తంగా ఉండి రోగాల భారీ నుండి తమ పశు వులను కాపాడుకోవాలని సూచించారు.


# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు కాంగ్రెస్ నేతల చేతుల మీదుగా అందజేత**



వట్పల్లి, జూన్ 9 (ప్రజా దర్బార్): వట్పల్లి మండల మార్కెట్ యార్డ్‌లో నేడు సీఎం సహాయనిధి (సీఎం ఆర్ ఎఫ్ )చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రఆరోగ్య శాఖ మంత్రిదామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి, మరవెల్లి మాజీ సర్పంచ్ శివశరణ్ పటేల్ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచి వైద్య ఖర్చులకు సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ యూత్అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# బస్సుల పంపిణీ కార్యక్రమానికి తరలి వెళ్లిన మహిళా సంఘాలు



నందిగామ జూన్ (ప్రజాదర్బార్): రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రం నుండి మహిళా గ్రూప్ సభ్యులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కు తరలి వెళ్లారు. సర్పంచ్ కొమ్ము కృష్ణ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చేపట్టిన బస్సుల పంపిణీ కార్యక్రమానికి తరులుతున్నామని మహిళా సంఘాల నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భగవంతు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ నర్సింలు, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, శివగల్ల ప్రవీణ్, టైలర్ కృష్ణ, సరిత మురళి, కిట్టు, నాయకులు చించేటి కృష్ణ, బొమ్మగల లింగం, కేశమోని రామచంద్రి, అభి రెడ్డి,మహిళ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderbad 39, Published From H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderabad 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040 27201814, Cell: 9440391525, E mail :prajadarbar94@gmail.com